Vol. II
No. 3



Saturday
13th April, 1957

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

Official Report

PART II—Proceedings other than Questions and Answers

CONTENTS

Note.— * at the commencement of the speech denotes confirmation not received in time from Members.

GOVERNMENT PRESS
HYDERABAD
1957

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

(Part II—Proceedings other than Questions and Answers).

OFFICIAL REPORT

Twelfth day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 13th April, 1957

The House met at Half Past Two Of the Clock

(MR. SPEAKER IN THE CHAIR).

Questions and Answers.

(See Part I).

Business of the House

శ్రీ ఎన్. వెంకయ్య: (అద్దంకి)—ఈ సమావేశము ఎంతవరకు వుంటుందో చెపుతారా?

మిస్టర్ స్పీకర్:—20వ తారీఖువరకు వుంటుందని ప్రస్తుతం అనుకొంటున్నాము.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి (ముఖ్యమంత్రి):— అంతేనండి. తాము చెప్పినది సరిగానే వుంది.

Condolence resolution re: Demise of Sri Tadi China Achchayya Naidu.

మిస్టర్ స్పీకర్:—మన ఆంధ్రరాష్ట్రంలో ఇదివరకు అసెంబ్లీ సభ్యులుగా వున్నటువంటి చీపురుపల్లి నియోజకవర్గానికి ప్రతినిధులుగా శ్రీకాకుళం జిల్లానుంచి ఎన్నుకోబడినటువంటి తాడి చిన్నఅచ్చయ్యనాయుడుగారు హృద్రోగమువల్ల ఈ నెల రెండవ తేదీన మరణించినారని నేను సభవారికి తెలుపుటకు చాలా విచారిస్తున్నాను. దీని విషయము ముఖ్యమంత్రి తీర్మానము ప్రతిపాదిస్తారు.

**Sri N. Sanjeeva Reddy* : I beg to move the following motion :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Tadi China Achchayya Naidu, former Member

of the First Andhra Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of his bereaved family".

వీరు ఆంధ్ర రాష్ట్రములో మాతో సహా సభ్యులుగా వుండేవారు. 68 ఏళ్ళ వయస్సు, పెద్ద వారు. చాలా మంచివారు. కాంగ్రెసు పార్టీవారు కాకపోయినా స్వతంత్ర సభ్యులుగా ఎన్నుకోబడినా, నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి కాబట్టి అన్ని పార్టీలవారు ఆయనను గౌరవిస్తూ వుండేవారు. వారికి అంత రాజకీయాలు తెలియవు. టక్కరితనము తెలియదు. మంచితనము మాత్రమే వారికి తెలుసు. అలాంటిపాతకాలపు మనిషి, బాగా వ్యాపారము చేస్తూ డబ్బు సంపాదించారు. డబ్బు సంపాదించడము ఒక్కటే కాదు, వచ్చినడబ్బు, బీదలకు, కూలీలకు సక్రమముగా యివ్వడము కూడా వారికి తెలుసు. అలాంటి గొప్పతనము గలిగినవారు, అట్టహాసాలకుపోయి వేల రూపాయలు ఖర్చు పెట్టకుండా ఎంతో simple life ను lead - చేసేవారు. చొక్కాలకు buttons వేసుకునేవారు కారు. అంతటి simple life ను గడిపేవారు. అంత ధనము సంపాదించికూడా అంత simple life గడుపుట చాలా కొద్దిమంది మాత్రమే చేయగలుగుతారు. అట్లా వుండగలిగినవారు కొద్దిమంది మాత్రమే వుంటారు. అలాంటి పెద్ద మనిషి తలవని తలంపుగా చనిపోయినారని పత్రికలలో చదివినప్పుడు చాలా విచారము కలిగింది. ఆ అసెంబ్లీలో చాలా తీవ్రమైన సమస్యలు చర్చిస్తున్నప్పుడు ఆ రోజులలో వారికి వున్న కొమారుడు కూతురు, చనిపోయారు. వారు సమావేశానికి రాలేరని మేము అనుకొన్నాము. మేము రమ్మనమని చెప్పడానికి సాహసించలేక పోయాము. మూడవ రోజుకు అసెంబ్లీకి రాగలిగారంటే వయసు అయిన కూతురును, కొడుకును పోగొట్టుకున్నా వారి పట్టుదలకు, వారి దీక్షకు నాకు ఆశ్చర్యమైంది. అతను పల్లెటూరువాడైనా ఎక్కువ చదువు సంధ్యలు లేకపోయినా చాలా గొప్ప గుణగణాలు గలిగిన వ్యక్తి. అలాంటి వ్యక్తి పోవడము ద్వారా చీపురుపల్లి తాలూకాకు కొంచెము లోటు కలిగిందనే అందరము భావిస్తున్నాము. మా సహ సభ్యుడుగా వున్న మిత్రుడొకరు అంతరించి నందుకు నా వ్యక్తిగతమైన విచారమే కాక సభవారి తరఫునకూడా మా విచారము వారి కుటుంబానికి తెలియ చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం).—అధ్యక్షా, ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడిన తరువాత పరిచయము మాకు వారితో లేకపోయినప్పటికీ, ప్రజా ప్రతినిధిగా ఈ శాసనసభలో వుండినవారి మరణానికి మాపార్టీ తరఫున కూడా సంతాపము తెలుపుతున్నాము.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట).—అధ్యక్షా, వారు ఈ సభలో సభ్యులుగా వున్న కాలములో మేము లేము. లేకపోయినప్పటికి అటువంటి మహావ్యక్తి మరణించినారని ముఖ్య మంత్రిగారు చెప్పగా విన్నాము. వారి మరణానికి మా పార్టీ తరఫున కూడా మా సంతాపము వెలిబుచ్చుచున్నాము.

శ్రీ బి. రత్నసభాపతి (బద్వేలు).—అధ్యక్షా, ఇదివరకు ఆంధ్ర ప్రాంతములో వున్నప్పుడు అసెంబ్లీ సభ్యులుగా చీపురుపల్లి నియోజకవర్గమునుంచి ఎన్నుకోబడినవారు చనిపోయారని తెలియడము చాలా విచారకరము అయిన విషయము. అదే నియోజకవర్గము నుంచి మొన్న జరిగిన

ఎన్నికలలో మాపార్టీ సభ్యుడు ఎన్నికైనారు. నిజముగా వారితో మేము ఏకీభవించినా, లేక పోయినా ఒకప్పుడు ఈ అసెంబ్లీకి ఎన్నికై ప్రజాభిమానాన్ని సంపాదించుకొన్న వ్యక్తి చనిపోయారు. వారి గుణగణాలు మాకు నేరుగా తెలియకపోయినా మిత్రులవల్ల చాలా విషయాలు తెలుసుకున్నాము. వారి మరణానికి మా పార్టీ తరఫున కూడా మా సంతాపాన్ని వెలిబుచ్చుతున్నాము.

శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు (చీపురుపల్లి).—అధ్యక్షా, మాజీ శాసనసభ్యులైన తాడి చిన అచ్చయ్య నాయుడు గారి విషయమై తెచ్చిన తీర్మానముతో ఏకీభవిస్తూ, ఆ నియోజక వర్గములో ఆయన తో కలిసి రెండు elections లోను నేను పోటీచేసి వున్నాను. కాబట్టి వారిని గురించి నాకు ఎక్కువ భాగము తెలుసు. కాబట్టి తమ ద్వారా కొంచెము ఈ సభకు చెప్పవలసివున్నది. ఆయనది ఒక గొప్ప జాతకము అని చెప్పాలి. ముఖ్య మంత్రిగారు ఆయన డబ్బు గడించారు అవి చెప్పారు. ఆయనకు డబ్బు వున్న రోజు లేదు, లేని రోజు లేదు ఆయన ఏ విధముగా డబ్బు సంపాదించినారో, యే విధముగా ఖర్చుపెట్టినారో ఆయనకే తెలుసు. కాని రెండో వారికి తెలియదు వేలు, లక్షలకొలది వ్యవహారముచేస్తూ వుండేవారు. ఎంత ఖర్చుపెడుతున్నదీ ఎంత వుందీ అనే సంగతి కూడా ఆయనకులేదు. మొదట నుంచి, విజయరామ్ మైనింగు కంపెనీ గర్భములో ఏర్పడిన నాటినుంచి ఆ విధముగానే డబ్బు ఖర్చుపెట్టారు కాని ఆయన బాగా డబ్బు సంపాదించారు అని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ డబ్బు గడింపు ఆయనిది కాదు. జేబులో వేలు, లక్షలు ఉన్నట్లయితే, ఆయన సుగుణవతి ఐయిన భార్య ఆ డబ్బు తీసుకొని ఆవిడే మేడ కట్టించి భూములు కొంది కాని ఆయన ఒక భూమిని కొనడముగాని, పిల్లలకు ఆస్తి సంపాదించడంగాని, ఇల్లు కట్టడముగాని అనే తలంపులే లేవు పేదలకు దానంచేసేవారు. జేబులో డబ్బు వున్నప్పుడల్లా ఎవరైన డబ్బు అవసరముగా వుందంటే లేదనడములేదు. మరునాడతడు గవర్నమెంటుకు పన్నులు చెల్లించవలసినా సరే తరువాత చూసుకొన వచ్చునని అవసరము గడుపుదామనే తరహాలో మనిషి. ఆయన చనిపోయిన వెంటనే వారింటికి పోయి నా సంతాపాన్ని తెలిపాను. మేమిద్దరము ఎన్నికలలో contest చేసి నప్పటికి మాకు వారు రాజకీయ తండ్రిగాను, మేము రాజకీయ పుత్రులుగాను, అనుకుంటూ వుండే వారలము. మేము canvass చేసుకొనేటప్పుడు ఒకరినొకరము నిందించు కొనడముగాని, మరో దృక్పథముతోగాని జరుగలేదు. ఆయన చనిపోయిన వెంటనే వారి గృహమునకు వెళ్ళి వారి భార్యకు వారి పిల్లలకు నా సంతాపాన్ని తెలిపాను. ఇపుడు సభద్వారా వారి పిల్లలకు, సుగుణవతి అయిన వారి భార్యకు నాయొక్క సానుభూతిని తెలుపవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్.—వారితో నాకు అంతగా పరిచయంలేదు. అయినా వారు ఒక మహావ్యక్తి గా పేరు బడసినవారు. ఆంధ్ర రాష్ట్రానికి మూలనున్న శ్రీకాకుళం జిల్లాలోని ఒక పల్లెటూరు లోని మహావ్యక్తి, మాంగనీసు సంఘాలకు అనేక వాటికి ఆయన యాజమాన్యం వహించినవారు. పంచాయితీ బోర్డులో సభ్యులుగా ఉన్నారు. ప్రజారంజకులుగా ఉన్నారు, మహా దాతగా ఉన్నారు. అటువంటివారు మరణించినందుకు ముఖ్య మంత్రిగారితోపాటు నేను కూడా నా పరితాపాన్ని తెలియచేస్తున్నాను.

The question is :—

" That this House places on record its deep sense of sorrow at the demise of Sri Tadi China Achchayya Naidu, former Member of the First Andhra Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of his bereaved family ".

The motion was adopted.

(One minute silence was observed. All the members standing in their places.

Adjournment Motion re : Rise in the prices of foodgrains.

మిస్టర్ స్పీకర్.—శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఒక విరామతీర్మానాన్ని ఇచ్చారు. అందులో రాష్ట్రానికి సంబంధించిన విషయాలున్నాయి. అఖిలభారత సంబంధమైన విషయాలున్నాయి. చాలా విషయాలున్నాయి. ఆ తీర్మానము ఇలా వుంది.

" This House stands adjourned to discuss a matter of urgent public importance arising by the constant rising of prices of foodgrains and clothing leading to the higher cost of living which aggravated with the introduction of decimal coinage without providing sufficient additional employment income or rise in wages ".

దశాంశ నాణెములవల్ల కూడా దేశానికి నష్టం కలుగుతుందని వీరు సెలవిస్తున్నారు. ఇది విరామతీర్మానంకాదు. అందుచేత దీనిని నిరాకరిస్తున్నాను.

Motion under Rnle 74 re: the condition of Harijans in Patapatnam area.

మిస్టర్ స్పీకర్.—తరువాత రూలు 74 క్రింద శ్రీ పి. గున్నయ్యగారు వారి ప్రాంతంలో ఉండే హరిజనుల కష్టాలను గురించి మంత్రిగారి దృష్టి కి తీసుకు రావాలనుకుంటున్నారు. మంత్రిగారికి ఆ కాగితం అందితే ఆ విషయమై విచారిస్తామని చెప్పవచ్చును.

సహకార శాఖామంత్రి (డి. సంజీవయ్య).—అందలేదు.

మిస్టర్ స్పీకర్.—అందలేదా? అయితే మరొకరోజు చూసుకుందాము. మంత్రిగారి దృష్టికి తేవడమే కదా వారికి కావలసినది. తప్పకుండా విచారించి న్యాయం చేస్తామని మంత్రిగారు హామీ ఇస్తున్నారు. కాబట్టి ఇక ఏమీ అవసరంలేదు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి (మాచెర్ల).—నేను గుంటూరు బియ్యపు మిల్లు కార్మికులకు సంబంధించి ఒక విరామతీర్మానాన్ని ఇచ్చినాను.

మిస్టర్ స్పీకర్.—అది ఈ రోజున రాదు. హోం మంత్రిగారు ఈ రోజున ఇక్కడలేరు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి.—దీనితో హోం మంత్రిగారికి సంబంధంలేదు. ఇది కార్మికమంత్రిగారికి సంబంధించిన విషయం.

మిస్టర్ స్పీకర్:—అది అందరికీ సంబంధించిన విషయము. తలకాయలు పగులగొట్టు కున్నారు కనుక హోం మంత్రిగారు కార్మిక మంత్రిగారు అందరూ చూడవలసిన విషయము. వారి తప్పా? వీరి తప్పా? అనే విషయం ఉన్నది. పత్రికలలో అక్కడ వారిని కార్మికులు కొట్టారని చదివాము. కార్మికులకు అన్యాయం జరిగిందని మీరు అంటున్నారు. ఈ విషయాలన్నింటిని సోమవారం నాడు హోం మంత్రిగారు వచ్చిన తరువాత వారి దృష్టికి తెసాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):—ఎవరో తలకాయలు పగలగొట్టారని చెప్పారు. మేము ఇచ్చిన విరామ తీర్మానం దానికి సంబంధించినది కాదు. తలకాయలు పగులని విషయమే మేము తెచ్చాము. దానితో హోం మంత్రిగారికేమీ సంబంధంలేదు.

The Home Minister will not come into the picture. Only the Minister for Labour is concerned with that.

అందువల్ల ఈవిరామ తీర్మానాన్ని సభ ఎదుటకు తీసుకరావాలని కోరుతున్నాను.

Motion under Rule 74 re: Mismanagement of the Basic Training School, Tiruvur.

మిస్టర్ స్పీకర్—ఈ aspect మీరు చెప్పినా పరిణామం చాలావరకు పోయింది, కనుక హోం మంత్రిగారు కూడా వచ్చిన తరువాత పెడతాము.

శ్రీ పేట బాపయ్య (తిరువూరు):—నేను ఒక విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలని తీర్మానం ఇచ్చినాను.

మిస్టర్ స్పీకర్:—అది కూడా ఇప్పుడే చెప్పమంటారా? శ్రీ బాపయ్యగారు ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచినది ఇది—"తిరువూరులో ఒక స్త్రీల పాఠశాల వున్నది. అక్కడ కొన్ని అక్రమాలు జరుగుతున్నాయట, ఒక యువకుడు నిరాహార దీక్ష పూనాడట. ఈ విషయాన్ని విద్యాశాఖమంత్రిగారి దృష్టికి తీసుకురావాలి" అని అడుగుతున్నారు. ఒక విరామ తీర్మానాన్ని ఇచ్చారు. నేను మనవి చేసేది ఏమిటంటే ఈ నిరాహార దీక్షలనేవి చాలా చవుక అయిపోయినాయి. ఎవరో మహానుభావులైన పొట్టి శ్రీరాములువంటివారు 3½ కోట్ల ప్రజల అభివృద్ధి కోసము నిరాహార దీక్ష పూనితే అంగీకరిస్తాము. కాని ప్రతి ఊరిలోను ఏ తగాదావచ్చినా కాలువ త్రవ్వలేదనో, స్కూలు బాగాలేదనో నిరాహార దీక్ష మొదలుపెడితే అటువంటి విషయాలన్నింటిని ఈ మహాసభవారు విరామతీర్మానాలుగా అంగీకరించకూడదని అభిప్రాయపడుతూ దీనిని తోసివేస్తున్నాను. అయినా శ్రీ బాపయ్యగారు ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తేవాలని కోరిన మీదట, ఈ విషయం మంత్రిగారి నోటీసులోనికి ఇదివరకే వచ్చిఉంటే ఏమైనా చెప్పవలెనని కోరుతున్నాను.

శ్రీ పి. బాపయ్య:—మంత్రిగారి దృష్టి కి తీసుకురావాలనే నేను కోరేది.

శ్రీ కె విజయభాస్కరరెడ్డి (ఎమ్మిగనూరు—జనరల్):—On a point of order Sir; అధ్యక్షులవారు తోసివుచ్చినామని చెప్పిన తరువాత చర్చ ఉంటుందా?

మిస్టర్ స్పీకర్:—చర్చ ఏమీ లేదు. మంత్రిగారితో ఏమైనా చెప్పదలచుకుంటే దానితో ముగిస్తాము. ఇప్పుడే కాదు ఇకముందు కూడా ఇటువంటి విరామతీర్మానాలు ఉపవాసాలు కారణంగా తీసుకురాకూడదనే నా రూలింగు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—విరామతీర్మానాన్ని మీరు లేవదీసినపుచ్చిన తరువాత మంత్రి గారు చెప్పడానికి నోటీసు ఉండాలి కదా?

మిస్టర్ స్పీకర్.—నోటీసేమీలేదు. మంత్రిగారు ఆ విషయమై ప్రస్తావిస్తారు.

విద్యాశాఖామంత్రి (శ్రీ ఎస్. పి. . పట్టాభి రామారావు).—అధ్యక్షా, నిరాహార దీక్షలను గురించిన తమ అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అని మనవిచేస్తున్నాను. ఎవరైనా ఏమైనా నా దగ్గరకువచ్చి చెప్పదలచుకున్నది ఉంటే చెప్పడానికి నా అభ్యంతరంలేదు, తిరిగి ఆలోచించడానికి నా అభ్యంతరంలేదు. కాని coersion వల్ల ప్రభుత్వాన్ని ఏమీచేయడానికి సాధ్యంకాదని చెబుతున్నాను.

శ్రీ కె. వి. యస్. పద్మనాభరాజు (రేవిడి):—On a point of information Sir ; దీనికి సంబంధించిన విషయము కాదు. మరొక విషయము అడుగుతున్నాను. భద్రాచలందగ్గర జరిగిన పడవ ప్రమాదం గురించి ఆ ప్రాంతం పర్యటన చేసి వచ్చిన మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారి రిపోర్టు సభ్యులకు తెలియచేసి దానిపై ఒక అరగంట చర్చ పెడితే బాగుంటుందేమో ఆలోచిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—అరగంట కాదు; రెండుగంటలచర్చ పెడదామనే ఆలోచిస్తున్నాము. సభా నాయకులు వచ్చిన తరువాత అందరమూ సంప్రదించుకుని ఒక పూట ఏర్పాటు చేసుకుందాము.

శ్రీ పి. సుందరయ్య :— అధ్యక్షా, మీరు లేచి నిలబడి వుండగానే విద్యాశాఖామంత్రిగారు లేచి నిలబడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :—నేను నిలబడి వుండగా మంత్రిగారు లేచినట్లు నేను చూడలేదు. చూస్తే వద్దనే వాణ్ణి.

Amendments to the Madras General Sales Tax (Turnover and Assessment) Rules, 1939.

**The Minister for Finance, Commercial Taxes and Land Reforms (Sri K. Venkata Rao)* : I beg to move :

" That the following draft amendments to the Madras General Sales Tax (Turnover and Assessment) Rules, 1939, published with Revenue Department Notification No. 818, dated the 12th September, 1939 at pages 1-5 of the Extraordinary issue of the Fort St. George Gazette, dated the 15th September, 1939 (as subsequently amended)which it is proposed to make in exercise of the powers conferred by sub-sections (4) and (5) of Section 3 of the Madras General Sales Tax Acts 1939 (Madras Act IX of 1939) be approved. The amendments hereby made shall be deemed to have come into force from the 31st December, 1956 ".

Draft Amendments

In the said rules—

In sub-rule (2) of rule 4,—

(1) in clause (*a*) the coma occurring after the word 'groundnut' shall be omitted and the words "and groundnut kernel' shall be added.

(2) after clause (*h*), the following clause shall be added, namely :--

" (*i*) Iron ore. "

ఇది formal amendment ఈ రెండు విషయాలు 1956వ సంవత్సరములో ఆంధ్ర శాసనసభవారు ఆమోదించిన బిల్లులో ఉన్నవి. ఇదివరకు ground nut అనే పదం ఉపయోగించారు కాని ఈ సవరణ ప్రకారం ground nut and ground kernel అవుతుంది ఎందుచేత నంటే ఆ శాసనం కింద ground nut kernel మీద కూడా పన్ను వేయడం జరిగింది. ముడి ఇనుము మీద కూడా పన్ను వేయడం ఆ శాసనంలోనే జరిగింది. కాని Consequential గా gazette లోవేయాల్సి వున్నది. ఇదివరకే ప్రభుత్వం చేసినది శాసనసభ ముందర formal సవరణగా ఇప్పుడు పెట్టడం జరిగింది. కొత్త వ్యవహారం దీంట్లో ఏమీా లేదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker : The question is :

" That the following draft amendments to the Madras General Sales Tax (Turnover and Assessment) Rules, 1939, published with Revenue Department Notification No. 818, dated the 12th September, 1939 at pages 1-5 of the extraordinary issue of the Fort St. George Gazette, dated the 15th September, 1939 as subsequently amended which it is proposed to make in exercise of the powers conferred by sub-sections (4) and (5) of Section 3 of the Madras General Sales Tax Acts 1939 (Madras Act IX of 1939) be approved. The amendments hereby made shall be deemed to have come into force from the 31st December, 1956 ".

Draft Amendments

In the said rules :—

In sub-rule (2) of rule 4,—

(1) in clause (*a*) the coma occurring after the word 'groundnut' shall be omitted and the. words "and groundnut kernel" shall be added.

(2) after clause (*h*) the following clause shall be added, namely :—

" (*i*) Iron ore. "

The motion was adopted.

The Madras Estates (Abolition and Conversion) into Ryotwari (Andhra Pradesh Second Amendment) Bill, 1957.

Mr. Speaker : The hon. Minister for Revenue will now introduce the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1957.

The Minister for Revenue (*Sri K.V. Ranga Reddy*) : I beg to introduce the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1957 and move that the Bill be referred to a Select Committee consisting of 15 members ".

Mr. Speaker : Motion moved :

" That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1957, be referred to a Select Committee.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :—On a point of order Sir, ఇప్పుడు మాకిచ్చిన motion లో 'Bill be taken into consideration' అని వుండగా మంత్రిగారు చదువుతూ 'and the Bill be referred to a Select Committee' అన్నారు. ఏ నిబంధన ప్రకారం అట్లా చదివారో తెలియకుండా వున్నది.

మిస్టర్ స్పీకర్ :—వారు 'That the bill be taken into consideration' అని move చేయవచ్చును. తరువాత దానికి సవరణగా వారే Select Committee కి పంపమని కోరవచ్చును. కోరితే నేను అంగీకరించాను కనుక సరిగానే వున్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, ఎప్పుడు కోరారో యిక్కడ మాకు చెప్పలేదు. Notice లేదు. సరిగా వుందని మీరు చెప్పారు గనుక ఒప్పుకోక తప్పదు. అంతేగాని యింతవరకు కోరలేదు. ప్రక్కన శ్రీ వెంకటరావుగారు కూర్చొని మీరు చదవండి అన్నారు. వారు చదివారు.

మిస్టర్ స్పీకర్ :—ఇందులో మీకు లాభంకూడా వున్నది. సభ్యులకు ఆలోచించడానికి అనేక సవరణలు యివ్వడానికి Select Committee లో విచారించడానికి అవకాశం వస్తుంది. కనుక నేను తమకు అడ్డం రాలేదు. సవరణ ప్రతిపాదించే హక్కు వారికున్నదని నేను ఒప్పుకున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—On a point of order, Sir, వారికి అటువంటి హక్కు లేదు. సవరణకు మళ్ళీ notice యివ్వాలి.

He should give notice of an amendment. Then only he will get a right.

ఇప్పుడు సవరణ ఏమీ లేదు. అన్నీ సంసార పక్షంగానే పోతున్నాయి. అందువల్ల అలా కాకుండా notice యిప్పిస్తే అది సక్రమంగా వుంటుందని ను విజ్ఞప్తి చేస్తున్నాను. లేకపోతే procedure defective గా వుంటుందని మీ దృష్టికి తెస్తున్నాను. మీకిది మాకు బాధకరం అటున్నారు. ఇది చాలా simple bill అని శ్రీ కళా వెంకటరావుగారు చెప్పారు. కాలయాపన లేకుండా వెంటనే ఆమోదించాలనుకుంటున్నాను. అందు వల్ల ఆ అవకాశం కలిగించడానికి అట్లాగే వుంచాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—దాని విషయంలో కూడా సవరణ మూజువాణిగానే ప్రతిపాదించవచ్చును. దానికి ప్రత్యేకంగా notice circulate కానక్కర లేదు. ఈ పద్ధతిలో యిదివరకనేక సార్లు చేస్తూ వచ్చాం కనుక మూజువాణీ సవరణ క్రింద అంగీకరించవచ్చును. Select Committee కి పంపించమని ప్రతిపాదించవచ్చును. ఇంక దీనిపైన తమరు చర్చించవలసినదని కోరుతున్నాను.

శ్రీ జి. యల్లమందారెడ్డి (కనిగిరి):— On a point of information, Sir, ప్రభుత్వమువారు ఈ బిల్లును ఏ ఉద్దేశముతో యివ్వడే pass చేయాలని ప్రతిపాదించారు? తరువాత యింతలోనే సెలెక్టు కమిటీకి పంపాల్సిన అవసరమేమి వచ్చిందో చెబుతారా?

మిస్టర్ స్పీకర్ :—చర్చలో అవన్నీ చెబుతారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—మేము మూజువాణీ సవరణ ప్రతిపాదించవచ్చునా?

మిస్టర్ స్పీకర్ :—చేయవచ్చును రాసివ్వండి.

శ్రీ వెంకటేశ్వర్లు :—నేను మూజువాణీ సవరణ ప్రతిపాదిస్తున్నాను.

"That the Select Committee should present its report before 15th April, 1957".

ఆ సెలెక్టుకమిటీ నివేదిక ఈ నెల 15వ తారీఖు లోపల అందాలి. 16వ తేదీ లోపున Bill pass చేయాలి అని నా సవరణ.

శ్రీ కె. వెంకటరావు :—మంత్రిగారు తేదీలు వగైరాలు చూసుకోవాలి. అవి చూసుకొని వీలుందో లేదో చెబుతారు.

మిస్టర్ స్పీకర్ :—వెంకటేశ్వర్లుగారికి చెప్పేదేమంటే అది సవరణ కాదు. సెలెక్టు కమిటీకి పోవాలనే తీర్మానం. సెలెక్టుకమిటీ సభ్యుల పేర్లు నిర్ణయం అయిపోతే అప్పుడు సభవారికి సూచనలు చేసే అధికారం వున్నది. ఇన్నాళ్ళలోపలనే సెలెక్టుకమిటీ రిపోర్టు రావాలనే term of reference యివ్వవచ్చు. అవన్నీ వున్నాయి. అయినప్పటికీ note చేస్తున్నాం.

"That the Select Committee report be presented before 15th".

శ్రీ జి. యల్లమందారెడ్డి :—15వ తేదీలోపల రావాలి. ఈ Session లోపల బిల్లు pass కావాలని మా ఉద్దేశ్యము.

మిస్టర్ స్పీకర్ :—15వ తేదీ లోపలనా ?

శ్రీ జి. యల్లమందారెడ్డి :—అవునండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—నా ఉద్దేశ్యంకూడా అదేనండి.

మిస్టర్ స్పీకర్ :—మీఉద్దేశ్యం అది అయితే స్పష్టంగా చెప్పాలి. చిన్న కాగితం మీద వ్రాసి నాకు పంపిస్తే బాగుంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—సవరణ మాదగ్గర లేకుండా పోయింది.

మిస్టర్ స్పీకర్ :—ఒప్పుకోడం వారి ఇష్టం.

శ్రీ కె. వెంకటరావు :—ఇంకొక రెవిన్యూ బిల్లు కూడా యీ Session లో వస్తున్నది. Estate Lands Act కు సవరణ బిల్లును కూడా సెలెక్టుకమిటీకి పంపించాలని కొంతమంది అభిప్రాయంలో appeal విషయం లో retrospective effect లో ఇచ్చేదానిని గురించి కొంచెం విపులంగా ఆలోచించ వలసినదనే భావం వున్నది. మంత్రిగారు ఆలోచించి 16 కో 17 కో, ఇంకోనాటికో తరువాత చెబుతారు. చెప్పాల్సిన బాధ్యత వారిది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య(సత్తెనపల్లి):— On a point of order, Sir, ఒకటో బిల్లు తీసుకురాకుండా రెండోబిల్లు తీసుకువస్తే మొదటి దాంట్లో వున్న విషయాలు రెండో దాంట్లో ఉదహరిస్తే మొదటిబిల్లు చట్టం కానప్పుడు దానిక్రింద చర్చ చేయడాని* వీలుందా ?

మిస్టర్ స్పీకర్ :—దానిక్రింద చర్చ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—చర్చ లేదని కాదు. రెండు బిల్లులు యిచ్చారు. ఒకదానికి నంబరు లేదు. రెండవ బిల్లుకు నంబరు యిచ్చారు. అది second Bill అన్నారు. second Bill సభ ముందున్నది. అందువల్ల మొదటి బిల్లు చట్టం కానిదే అది చట్టం అయినట్లు దీంట్లో ఉదహరిస్తే ఆచరణలో లేనిదానివి గురించి జరిగి పోయిందని Past tense లో వ్రాయడానికి వీలులేదు. కనుక చర్చించడానికి అవకాశంలేదు.

మిస్టర్ స్పీకర్ :—మొదటి Bill కు రెండవ Bill కు సంబంధం లేదు. మొదటి బిల్లు General Bill, రెండవ బిల్లు appeal కు మాత్రమే సంబంధించినది. ట్రిబ్యునలు తీర్పు మీద హైకోర్టుకు ఒక సంవత్సరంలోపల appeal చేయాలి అన్నారు. కనుక మొదటి బిల్లు pass అయినా కాక పోయినా రెండవ బిల్లుకు అడ్డం రాదు. మొదటి బిల్లు ప్రసక్తి రెండో బిల్లులో లేదు. 'General definition of the estate' ఏమయినప్పటికి విచారణ ఉన్నది. ఆ విచారణ మీద appeals కు

సంబంధించిన రెండవ బిల్లుమీద చర్చించ వచ్చు. కనుక మొదటి బిల్లు ప్రసక్తి అవసరం లేదు. ఈ Session లోనే అన్నీ పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతోనే శ్రీ కళా వెంకటరావుగారు చెప్పారు గాని రెండు బిల్లులకు సంబంధం లేదు.

శ్రీ కె. వి. రంగారెడ్డి :—అధ్యక్షా, గౌరవ సభ్యులు యీ బిల్లును పరిశీలించక పూర్వము దానిని గురించి కొన్ని ముఖ్యాంశములను మనవి చేయ దలచినాను, ఈ చట్టంలోని కొన్ని సెక్షనుల మార్పు కొరకే యీ బిల్లు ప్రవేశ పెట్టబడినది. ఆ మార్పులు ముఖ్యమైన కొన్ని విషయాలకు సంబంధించి వున్నవి.

సెటిల్‌మెంటు ఆఫీసరుకు ఇది ఇనాము ఎస్టేటు అవునా, కాదా అని తీర్మానము చేసే అధికారము ఈ బిల్లులో ఇవ్వబడింది. భూమి పట్టాకు అర్హులైనవారు ఎవ్వరని తీర్మానము చేసే అధికారము వారికే ఇవ్వబడింది. ఈ రెండు తీర్మానాలపై అప్పీలుచేసే అధికారము పార్టీకి ఇవ్వబడింది. any person అనే శబ్దము వాడబడింది గనుక 'Person' అంటే ప్రభుత్వము కాదని, ప్రభుత్వముకు ఆ తీర్మానమునకు వ్యతిరేకముగా అప్పీలుచేసే అధికారములేదని తీర్మానించబడింది.

శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం—జనరల్)—మంత్రిగారు ఇప్పుడు ప్రవేశపెట్టింది మొదటి బిల్లు. కాని రెండో బిల్లు గురించి చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్.—రెండవ బిల్లే ప్రవేశపెట్టారు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు.— Notice లో ఆ విధంగాలేదండి.

మిస్టర్ స్పీకర్:—సరిగావుంది, బాగుందని నేనే దస్కతుచేసి ఇచ్చాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి.—ఇప్పుడు వుండే శబ్దాలను బట్టి ప్రభుత్వమునకు అప్పీలుచేసే హక్కు లేదని తీర్మానించబడినది. అందువల్ల కొన్ని చిక్కులు కలుగుతున్నవి. ఆ చిక్కులులేకుండా చేయటానికి ఈ బిల్లు ప్రవేశపెట్టబడినది. ఇనాము ఎస్టేటు అవునా, కాదా అనే తీర్పును అంగీకరించకుండా ఏ విధంగా ప్రైవేటు పార్టీ అప్పీలుచేస్తాడో అదే విధముగా ప్రభుత్వము అప్పీలుచేసే హక్కు కలిగివుండాలని ఈ సవరణచేయబడింది. ఇదే విధముగా ఒకరు పట్టాకు అర్హులని సెటిల్‌మెంటు ఆఫీసరు తీర్మానించినపుడు అది Public interest కు వ్యతిరేకముగా కాని, లేక మరి ఏ కారణమైనా సరి అయిన కారణముంటే ప్రభుత్వముకు అప్పీలుచేసే హక్కు వుండవలెనని రెండవ సెక్షన్‌లో వ్రాయబడింది. ఈ బిల్లు అంగీకరింపబడిన తరువాత తీర్మానమైన తేదీనుంచి ఒక సంవత్సరములోపున అప్పీలుచేసే హక్కు ప్రభుత్వమునకు వుండాలి. అంతకుపూర్వమే తీర్మానించబడినట్లయితే ఈ బిల్లు చట్టమైన తేదీ నుండి ఒక సంవత్సరములో అప్పీలుచేసే హక్కు వుండవలెనని ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది. ఈ నాల్గు విషయాలుకూడా ఆక్షేపణీయమైనవి కావని తెలియజేస్తున్నాను. ఇనాము ఎస్టేటు అవునా, కాదా అనే విషయము రైతు హక్కుకు సంబంధించి వుంటుంది. కనుక రైతుక హక్కులేకుండా పోయినప్పుడు ప్రభుత్వమునకు అప్పీలుచేసుకోవచ్చు. దీనివల్ల ఎవరికి నష్టము వుండదు. కేవలము రైతుల ఉపయోగముకొరకు ఈ అప్పీలు హక్కు కోరబడింది. ఏ వ్యక్తికి

అయినా భూమి పట్టా ఇచ్చే హక్కుకు Settlement Officer ఇచ్చినా, అది public interest కు వ్యతిరేకముగావుంటే మాత్రం ప్రభుత్వమునకు అప్పీలుచేయ వలసిన అవసరంవస్తుంది. ఈ సందర్భములో కాక ఇతర సందర్భాలలో ప్రభుత్వమునకు అప్పీలుచేసే హక్కువుండదు. అవసరము కూడా వుండదు. ఈ విధముగా రెండు సందర్భాలలో అప్పీలుచేసే హక్కు ప్రభుత్వానికి వుండాలని, దానికి సమంజసమైన సమయము, అంటే ఒక సంవత్సరము వారికి అప్పీలుచేసే అవకాశంవుండాలని ఈ సవరణలు తేబడ్డవి. కనుక దానిని Select Committee కి పంపించడానికి అంగీకరించవలసిందిగా నేను గౌరవసభ్యులను కోరుచున్నాను. సెలెక్టు కమిటీకి పంపించవలసిన కారణాలు మీతో మనవి చేస్తాను. అప్పీలు చేసే హక్కు ఇచ్చినందువల్ల గత 1945 నుండి ఇంతవరకు ఏ పరిష్కారము జరిగినదో, ఆ భూములపై యింకా ఇతరులకు ఎవరికైనా హక్కువున్నదో, వారికి ఎంతవరకు నష్టము కలిగినదో అనే సమస్యవచ్చింది. ఇక సంవత్సరము గడువు ఇవ్వవలెనా, లేదా అనే సమస్యవచ్చింది. వాటి నన్నింటిని గురించి గూడా జనరల్ హక్కులు ఇతర కానూన్‌లలో వున్నవి. అయినప్పటికీ చక్కగావిచారించి ఇతరులకు నష్టము కలుగకుండా చూడాలని చాలా మంది అభిప్రాయ పడుతున్నారు. ఇందులో ప్రభుత్వానికి భేదాభిప్రాయములేదు. కొందరు వ్యక్తులకు నష్టము కలగాలనే ఉద్దేశ్యము లేదు. శాంతముగా, సాధక బాధకాలను విచారించే అవకాశం దొరుకుతుంది కనుక దీనిని Select Committee పంపితేమంచిది. కనుక దీనిని మీరంతా Select Committee కి పంపటానికి ఆమోదిస్తారని ఆశిస్తూ, హామీఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్.— Select Committee లో సభ్యులు ఎంతమంది.

శ్రీ కె. వి. రంగారెడ్డి.—15 మంది.

మిస్టర్ స్పీకర్.—ఈ బిల్లు సెలక్టు కమిటీకి పంపవలెనని రెవిన్యూ మంత్రిగారు మీ ముందు పెట్టారు. దీని విషయమై సభ్యులు చర్చించాలని కోరుతున్నాను.

శ్రీ బి. శంకరయ్య.—అధ్యక్షా, బిల్లు యొక్క Objects and reasons లో Post settlement under tenure estates కు నష్టపరిహారము తగ్గించేదానికీ ఈ బిల్లు ఉద్దేశింప బడినదన్నారు. ఇప్పుడు అటువంటి Estates ఎన్ని వున్నవి ? గవర్నమెంటుకు అప్పీలు చేయడానికి ఎన్ని వున్నవో తెల్పమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకరు.—మీరు యింకో బిల్లు కలుపుతున్నారు. రెండో బిల్లులో అప్పీలు సంగతి వుంది కాని Estates అవునా, కాదా అని లేదు.

శ్రీ బి. శంకరయ్య.—రెండో బిల్లు సంగతే.

"..........cases do occasionally arise where such decision has to be contested by the Government on the ground that the village is not an inam estate but is a post-settlement under-tenure estate, in which case the scale of compensation payable by Government is very much less than in the case of an inam estate."

అని ఈ బిల్లులోనే వున్నది. ఇప్పుడు అనుమానముగా వున్నటువంటి Estates ఎన్ని వున్నవి? ఆ information ముందు సేకరించే, బిల్లు తెచ్చివుంటారని భావిస్తున్నాను. ఆ విషయం తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి —ర్యైత్వారీ భూములు కానటువంటివన్నీ ప్రభుత్వానికైనా రావాలి, లేదా ఇనాందారుకుగాని జమీందారుకు గానీ పోవాలి. ఐతే కొన్ని భూములలో ప్రభుత్వానికి ఇంట్రెస్టు వుంటుంది. ఆ భూములు ప్రభుత్వానికి కావలసి వుంటాయి. ఈ విషయంలో వెనుకటి చట్టంలో స్పష్టంగా ఒక నిబంధన లేనందు వల్ల చిక్కు వచ్చింది. పట్టా పొందిన భూములే ర్యైతులకు చెందుతాయి, తక్కిన భూములు తన స్వంత కమతములని జమీందారు వాటిని తీసుకున్నట్లయితే దానిని నిరోధించడానికి ప్రభుత్వానికి హక్కు లేదు.

" Section 9 (3) of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948 (Madras Act XXVI of 1948), empowers the Settlement Officer to decide whether an inam village is an inam estate or not. Any person deeming himself aggrieved by a decision of the Settlement Officer may appeal to the Tribunal under Section 9 (4) (*a*). According to Section 3 (22) of the Madras General Clauses Act, 1891, the expression "person" includes any company or association of individuals, whether incorporated or not, but does not include the Government and hence it has been held in some cases that the Government cannot appeal to the Tribunal against the decision of the Settlement Officer under section 9 (3)..................."

" Although the Government may not be generally concerned with a decision of the Settlement Officer as to whether a particular village is or is not an inam estate, cases do occasionally arise where such decision has to be contested by the Government on the ground that the village is NOT an inam estate but is a post-settlement under-tenure estate, in which case the scale of compensation payable by Government is very much less than in the case of an inam estate. It is, therefore, considered that the Government also should have a right to prefer an appeal against the decision of the Settlement Officer under Section 9 (3) and that such appeals should be preferred within one year from the date of the decision, or if the decision was given before the Bill comes into force, within one year from the commencement of this Amendment Act, Clause 2 of the Bill makes necessary provision for the purpose in section 9 (4).

బారా ఫసలీకి దరిమిలా పుట్టినటువంటి ఇనాములైనట్లయితే వాటిపై మేలువరం హక్కు మాత్రమే వుంటుంది గనుక ప్రభుత్వమిచ్చే కంపెన్సేషన్ తక్కువగా వుంటుంది. బారా ఫసలీకి పూర్వం పుట్టిన ఇనాములకు మేలువరం కుడివరం రెండు హక్కులూ వుంటాయి అనే ప్రిజంషన్ ఒకటి వున్నది. గనుక కంపెన్సేషన్ ఎక్కువ యివ్వాలి, ఆ విధంగా కంపెన్సేషన్ యిచ్చే విషయంలోను భూమిపై హక్కు నిర్ణయించే విషయంలోను ప్రభుత్వానికి సంబంధం

వున్నది గనుక గవర్నమెంటు సెటిల్మెంటు ఆఫీసరుయొక్క తీర్పుపై అప్పీలు చేయడానికి అవకాశం వుండాలనే ఉద్దేశంతోనే యీ బిల్లు తేబడింది. అంతేగాని ప్రత్యేకంగా కొన్నిటిని ఎస్టేట్సుగా చేయడంతో దీనికి సంబంధం లేదు. ఆ బిల్లు వేరే వస్తుంది.

"Provision is also made in the Bill requiring the Tribunal to give notice to the Government whenever an appeal is filed by an aggrieved person against the decision of the Settlement Officer under section 9 (3). This provision is intended to enable the Government to implead themselves, whenever they consider it necessary to contest the decision of the Settlement Officer under section 9 (3).

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, ఎంతో కాలంనుంచి యిలాంటి బిల్లు కావాలని మేము ఆందోళన చేస్తూవచ్చాము. మొదట యిదే రకమైన బిల్లు మద్రాసు అసెంబ్లీలో ప్రవేశ పెట్టబడింది. తరువాత ఏ కారణం చేతనో విచారణ లేకుండాను, చర్చ లేకుండాను, ఆ ప్రభుత్వం ఆ బిల్లును ఉపసంహరించుకొన్నది. అందువల్ల ఈ బిల్లును యిప్పుడు సెలక్టు కమిటీకి పంపుతామని ప్రభుత్వం చెబుతూ వుంటే మాకు అనుమానాలు కలుగుతూన్నాయి. ఈ బిల్లును సెలెక్టు కమిటికి పంపవలసిన అవసరం ఎంతమాత్రం లేదని ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఇందులో వున్న క్లాజులు చాలా సింపిల్‌గా వున్నవి. అంతేగాకుండా అవి చాలా అవసరమైనటువంటివి. ఇప్పటికే యీ బిల్లు తీసుక రావడానికి ఎంతో జాగు చేసింది. ప్రభుత్వం ఏదో విధంగా యీనాడు ఈ బిల్లును శాసనసభకు తెచ్చినప్పటికీ తిరిగి దీనిని సెలెక్టు కమిటీకి పంపించాలనే సూచన ప్రభుత్వం చేయదలచడం భయ, సందేహాలకు దారి తీస్తున్నది. నిన్నటి రోజున 32 క్లాజులున్న బిల్లును తీసుక వచ్చారు. అందులో ఎన్నో ముఖ్యమైన విషయాలున్నాయి. మంత్రిగారికి తెలియనటువంటివి, సభ్యులకు తెలియనటువంటివి ఎన్నో సమస్యలున్నాయి. అట్టి వాటిని పరిశీలించడానికీ విపులంగా చర్చించడానికి వీలుగా దానినిసెలెక్టు కమిటీకి పంపించవలసినదని మేము కోరగా దానిని సెలెక్టు కమిటీకి పంపినట్లయితే కాలయాపన అవుతుందని ప్రపంచం తలక్రిందులవుతుందని దానిని వెంటనే ఆలోచనకు తీసుకోవాలని మంత్రిగారు చెప్పారు. ఐతే ఈ బిల్లులో రెండు క్లాజులు మాత్రమే వున్నాయి. అందులో ఇదీ చాలా ముఖ్యమైనటువంటి బిల్లు. జమీందారులకు, నష్టపరిహారం ఇచ్చేటటువంటి విషయాలను జమీందార్లు స్వంత కమతాల పేర్లతో రైత్వారీ పట్టాలు పొందుటను నిలుపుదల చేసే విషయంలోనూ ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవలసి వుంది. జమీందారులు వేలాది ఎకరాలు స్వంత కమతాలక్రింద కాజేస్తూ వుంటే దానిని నిరోధించడానికి, సెటిల్‌మెంటు ఆఫీసరుయొక్క తీర్పులపై అప్పీలు చేయడానికి యిప్పటికీ ప్రభుత్వానికి అధికారం లేకుండా యున్నది. మనం జమీందారులను రద్దు చేశాం, అని చెప్పుకుంటున్నామే గాని వేలాది లక్షలాది భూములను జమీందారులు స్వంత కమతాలుగా చేసుకుంటున్నారు. ఇట్టి చర్యలను వెంటనే ఆపుచేయవలసిన అవసరముంది. ఇప్పటికే ఎంతో ఆలస్యం జరిగింది. ఇలాంటి పరిస్థితులలో యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపితే యింకా ఆలస్యం జరగడానికి, బిల్లులోని ముఖ్య ఉద్దేశాలు మారిపోవడానికి అవకాశం కలగవచ్చు. ఈ బిల్లులో చిక్కు సమస్యలేవీ లేవు. పరిశీలించవలసిన అంశాలు కూడా ఏవీ లేవు. బిల్లులో ఉపయోగించిన పదజాలంకూడా చక్కగా వుంది. బిల్లును చాలా బాగా డ్రాఫ్టు చేశామని

ప్రభుత్వంవారే చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో యీ బిల్లును సెలెక్టు కమిటీకి ఎందుకు పంపవలసి వచ్చిందో అర్థం కావడం లేదు. ఈనాడు అనేక రకముల ఇంటరెస్టుకలవారు మన అసెంబ్లీలో వుంటున్నారు. వారిలో కొందరికి ఈ బిల్లును వెంటనే ప్యాసు చేయడం యిష్టం లేదు. దీనిని వాయిదా వేయాలని, వాటర్ డౌన్ చేయాలని వారి అభిమతం. ఇందుకోసమయ్యే, యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపుతున్నారేమో ననే నాఅనుమానం. దీనిని ఆవిధంగా చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యములేమో స్పష్టంగా చెప్పబడి వున్నవి.

సెటిల్‌మెంటు ఆఫీసర్లను కట్టుకొని జమీందారులు, పెద్ద భూస్వాములు ప్రజలకు ప్రభుత్వానికి నష్టం వచ్చేటట్లు అనేక తీర్పులను తమ పక్షాన పొంది వున్నారు. ముఖ్యంగా కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, మునగాల, ముక్త్యాల జమీందారీలలో యిలాంటి సంఘటనలనేకములున్నాయి. ఆ తీర్పులన్నిటిని తిరుగ తోడవలసిన అవసరమెంతైనా ఉంది. ఆ తీర్పులను ఎంత త్వరగా రద్దు చేసినట్లయితే అంత త్వరగా ప్రజలకు మేలు కలుగుతుంది. మునగాల పరగాణాలలో సెటిల్‌మెంట్ ఆఫీసర్లు యిచ్చినటువంటి తీర్పులవల్ల ప్రభుత్వానికి ఎంతో నష్టం వచ్చింది. దానివల్ల మునగాల రాజా యీనాడు 4 వేల ఎకరాలు స్వంత కమతం భూమిగా కాజేయడం జరిగింది. ఈ భూమి మీద మునగాల రాజాకు ఆక్యుపెన్సిరైట్ లేదని చెప్పినప్పటికి కూడా ఆయన తనకే ఆక్యుపెన్సిరైట్ వుందని చెబుతూ దానిని వేలం వేయడం జరుగుతూయున్నది. ఆ విధంగా పొలాలు అమ్మి యీ జమీందారులు కొన్ని లక్షల రూపాయలు ప్రజలవద్ద నుంచి దోచుకుంటున్నారు. దానిని అరికట్టడానికి మార్గమేమిటి ? ఈ బిల్లును వాయిదా వేస్తే దానిని అరికట్టడానికి వీలవుతుందా? లేక వెంటనే ఈ బిల్లును ప్యాసు చేసి, జమీందారులకు గల హక్కేమో నిర్ణయిస్తే వీలవుతుందా ; యిప్పటికే చాలా ఆలస్యమైనది. యిప్పటికే చాలామంది జమీందారులు రైత్వారీ చట్టాలు పొందుతున్నారు. అవన్నీ పునఃపరిశీలన చేయవలసిన అవసరమున్నది. అసలు ఈనాడు యీబిల్లును సెలెక్టు కమిటీకి పంపించడంలో ఉద్దేశం ఏ విషయాలు విచారించడానికి ? యీ బిల్లులో తెలిపిన ఉద్దేశ్యంతో అందరము ఏకీభవిస్తున్నాం. ఈ బిల్లులోని పదజాలంలో తప్పులున్నాయనా, లేక సాంకేతికమైన యిబ్బందులేమైనా ఉన్నాయనా, ఎందుచేత ఈ బిల్లును మనం సెలెక్టు కమిటీకి పంపవలసిన అవసరం కలుగుతున్నది. 1952వ సం. లో రాజగోపాలాచారిగారు యిటువంటి బిల్లును అసెంబ్లీకి తేవడం జరిగింది. అదేవిధమైన బిల్లును ఈనాడు మనముందుకు ప్రభుత్వంవారు తీసుక వచ్చారు. ఆ బిల్లుకు ఈ బిల్లుకు తేడా ఏమాత్రం లేదు. ఏ కారణంచేతనో 1952 సం. లో తెచ్చిన బిల్లును ఆ ప్రభుత్వం విరమించుకున్నది. తిరిగి 1954 సంవత్సరంలో అటువంటి బిల్లునే కోటిరెడ్డిగారు శాసనసభకు తెచ్చారు. ఆ బిల్లు ప్యాసు కాకముందే ఆ ప్రభుత్వంవారు రాజీనామా ఇచ్చి వెళ్ళిపోయినారు. ఈ రోజున అట్టిదే అయిన యీ బిల్లును, అతి ముఖ్యమైన బిల్లును, యింతవరకు మన కాంగ్రెసు ప్రభుత్వం తెచ్చిన ఒకే ఒక ప్రొగ్రెసివ్ లెజిస్లేషనును వారు ఈ నాడు ప్యాసు చేయకుండా కాలయాపన చేయబూనడం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

1948వ సంవత్సరంలో జమీందారీ రద్దు చట్టాన్ని ప్యాసు చేశాం. ఐతే ఆ చట్టంలో ఎన్నో లోపాలున్నాయి. ఆ లోపాలను తొలగించడానికి యీనాటివరకు ప్రయత్నం జరగలేదు.

యిప్పుడు యీ బిల్లుద్వారానైనా కొంత న్యాయం రైతులకు జరుగుతుందనుకున్నాము. సెటిల్‌మెంట్ ఆఫీసర్లను పట్టుకొని అనేక వేల ఎకరాలనుజమీందారులు తమ స్వంత కమతాలుగా మార్పించుకున్నారు. వాటిని రెక్టిఫై చేయవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను. అలాంటప్పుడు పార్టీలో కొందరు అభ్యంతరం తెలియజేస్తున్నారనే కారణంతో యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలనే కోరుతున్నారు గాని, పేరు అవసరం లేదని చెబుతున్నాము. యీ బిల్లును వెంటనే ప్యాస్‌చేయించవలసినదని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కొన్ని, కొన్ని యీనాం గ్రామాలున్నాయి. వాటిని అండర్ టెన్యూర్ ఎస్టేట్సుగా డిక్లేర్ చేసినట్లయితే గవర్నమెంటువారు తక్కువ కాంపెన్‌సేషన్ యివ్వవలసి వుంటుంది. దానివల్ల ప్రభుత్వం వారికి లాభం వస్తుంది. యింతేగాక జమీందార్లు యీనాడు వేలాది ఎకరాలను కాజేసి కూర్చున్నారు. ఆ భూముల విషయమై అప్పీలు చేయడానికి ప్రభుత్వానికి అధికారం లేదు. ఈనాటికి కూడా మునగాల, ముత్యాల ఎస్టేట్లలో జమీందార్లు అడవులను కొట్టివేసి, వాటిని స్వంత భూములుగా చేసుకొని అమ్ముకొంటున్నారు. నందిగామ తాలూకాలో అడవులన్నీ జమీందారు క్రిందనే వున్నాయి. జమీందారుకు డబ్బు కావలసినప్పుడల్లా ఆయన భూములను అమ్మివేయడం జరుగుతున్నది. ఈ నాడు చెరువుల మీద పెత్తనం జమీందార్లకే వున్నది. ఇటువంటి ఆక్రమణలను నిరోధించాలంటే ప్రభుత్వానికి అధికారం వుండాలి. అందువల్ల ఏవిధమైన జాప్యంలేకుండా ఈ బిల్లును ఇప్పుడే ప్యాసు చేయాలని కోరుతున్నాను.

ఎస్టేటు ల్యాండు ఆక్టులో ఎన్నో లోపాలున్నాయి. ముఖ్యంగా బి. ఎ. బి. యల్ చదువుకున్న వారికి అందులోని లోపాలు అర్థమవుతాయి. జమీందార్లకు ఎన్నో భవనాలున్నాయి. జమీందారీల పరిపాలన నిర్వహణకు ఉపయోగిస్తూ వుండిన భవనాలన్నీ ప్రభుత్వానికి చెందవలసి వున్నదని ఎస్టేటు రద్దుచట్టంలోవుంది.

అయితే ఆ రోజు కళా వెంకట్రావుగారు దాంట్లో ఒక చిన్న క్లాజు వ్రాశారు. అది ఎందువల్ల వ్రాశారో ఇప్పటికీ నాకు బోధపడడంలేదు. దాంట్లో 'and for no other purpose' అని ఉన్నది. అంటే ' ఇంక ఏ పనికోసం వినియోగించకుండా estate వ్యవహారాలకోసం వినియోగిస్తే' అని ఆవిధంగా దాంట్లో వ్రాసిఉన్నది. ఈ defect వల్లనే ఇప్పటివరకు ఈ Act pass అయి 9 సంవత్సరాలు కావస్తున్నప్పటికి ఒక్క జమీందారీ building కూడా ఈ ప్రభుత్వము తీసుకోలేకపోయింది. ఆంధ్ర అసెంబ్లీలో ఈ ప్రశ్నవచ్చింది. ఎన్ని జమీందారీ buildings తీసుకొన్నారని అడిగితే, ఒక్క building కూడా తీసుకోలేదని సమాధానం చెప్పవలసివచ్చింది. ఎందువల్ల ? Estates Abolition Act లో ఉండేటటువంటి defect వల్లనే ఈ విధంగా జరిగింది. "and for no other purpose " అనే పదాలు తీసివేయవలసిందని నేను ఒక తడవ ఒక బిల్లుకు నోటీసు కూడా ఇచ్చాను. దానికి అతీగతీలేదు. ఎట్లాగూ మంత్రులకు చదవడానికి time ఉండదు. మనమైనా చదివి చెప్పితే చేస్తారేమోఅంటే, అది కూడా లేదు. అదే కాదు, private lands విషయం చూడండి. జమీందార్లకు ఇంతంత private lands ఎందుకు ఉండాలి ? ఇప్పుడైనా సరే, ఈ బిల్లు

pass చేసే ముందు, ఈ estates లో ఇంత private lands జమీందార్లు తీసుకోగలిగారు, అనేమైనా చెప్పతారా అంటే, ఆ information వారికిలేదు. Revenue Department లో అసలు ఈ information ఉండదు. ఈ information సంపాదించమంటే, Revenue Department కు ఎందుకు ఈ డబ్బు ఖర్చు అని సమాధానం మాత్రం వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయాన్ని తెలుసుకోవలసిన బాధ్యత ఉన్నదని హెచ్చరికచేస్తున్నాను. ఎన్నివేల ఎకరాలు వారు private lands — declare చేసుకొంటున్నారు? ఎన్నివేల ఎకరాల forest భూమిని వారు కాజేసుకుంటున్నారు? ఈ రోజు తమ భార్యపేరుపెట్టి, అక్కడినుంచి ఇంకొకరికి అమ్మించి వారి దగ్గరుంచి మళ్లీ జమీందారుకు వచ్చేటట్లుచేసి, ఈ విధంగా ఎన్నివేల ఎకరాలు కాజేశారో మీ దగ్గర ఏమైనా information ఉన్నదా? ఆ information మీరు సంపాదించలేదు. మా పార్టీ నాయకులనుగాని మా పార్టీ workers ను అడిగినా, లేక మీ పార్టీనాయకులనుగాని, మీ పార్టీ workers ను గాని అడిగినా, జమీందారీ areas లో పనిచేసేవాళ్ళను ఎవరిని అడిగినా సరే, చెప్పడానికి వీలుంటుంది. అదేమి కూడా చేయరు. బిల్లు తీసుకువచ్చి "దీనిని Select Committee కి పంపించడమైంది, అక్కడ అవసరమైనదంత కూడా చేస్తారు" అని చెప్పారు. ఈ సందర్భంలో నేను ఒకటే విషయం చెప్పదలచుకొన్నాను. buildings గురించి నేను చెప్పిన ముఖ్యమైన సవరణలు తప్పకుండా తీసుకువస్తేనేగాని ప్రభుత్వానికి buildings దొరకవు అని చెప్పతున్నాను. ఈపేళ్ల మునగాల పరిగణాలో మునగాల రాజాగారికి పెద్దపెద్ద buildings ఉన్నాయి. అవి గనుక తీసుకొంటే, hospitals గాని, ఇంకేమైనాగాని పెట్టడానికిచాలా వీలుగా ఉంటుంది. అవన్నీ ఈనాడు వారు maintain చేయడం కూడా కష్టంగా ఉన్నది. అవి అప్పుడప్పుడు పడిపోతూ కూడా ఉంటాయి. అందువల్ల ఎవరికి కష్టాలు, నష్టాలు లేకుండా ఆ buildings తీసుకోవచ్చు. మునగాల ఎస్టేట్‌లో ఊరూర ఒక building ఉన్నది వాళ్ళది. అవన్నీ శిథిలమై పోతున్నాయి. అటువంటి పరిస్థితులలో అవన్నీ కూడా తీసుకొనవలసిన అవసరమున్నదనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కనుక ఈ బిల్లును, ఇదివరకే తీసుకువచ్చింది, ఇంతవరకైనా pass చేయండి అని అడిగాము. అందువల్లనే ఈ బిల్లును Select Committee కి refer చేయాలని మేము మాత్రము amendment ఇవ్వలేదు. ఎందువల్లనంటే, దీనిలో ఏమాత్రం జాప్యం జరిగినాసరే ఎవరో ఒకరు సైంధవుణి లాగా అడ్డముపడి ఈ బిల్లు pass చేయనీయకుండా చేస్తారనే అనుమానం మాకు పూర్తిగా ఉన్నదీ, అందువల్ల, ఈ బిల్లుగాని, తరువాత వచ్చే బిల్లుగాని Select Committee కి పంపించకుండా, here and now ఈ అసెంబ్లీలోనే తక్షణం pass చేయవలసినటువంటి అవసరం ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎందువల్లనంటే Select Committee కి పంపించినటువంటి Inams Bill కు ఏ గతిపట్టిందో మాకు తెలుసు. ఆ బిల్లు ఎన్ని అవతారాలు దాల్చింది? ఆ బిల్లుకు మొదట ఉన్న రూపము తరువాత ఏమైనా ఉన్నదా? ఎందువల్ల అన్ని రూపాలు చేయవలసి వచ్చింది, మీ పార్టీలోనే కొంచెమైనా అభివృద్ధికరమైన మార్పు చేస్తా

మంటే, అడ్డంపడేవాళ్లు అనేకమంది ఉండడంవల్ల ఆ బిల్లు ఆ విధంగా తయారైందని ఆలోచించుకున్నారా? అందువల్ల, ప్రజలకు ఏదో మేలుచేయాలనే ఉద్దేశంతో ఈ బిల్లు ప్రవేశపెట్టి మళ్లీ దీనిని Select Committee కి పంపిస్తున్నామంటే గతములో Inams Bill కు పట్టిన గతే దీనికి కూడా పట్టే ప్రమాదం లేకపోలేదు. అందువల్ల, ఎవరైతే అభివృద్ధి కావాలని కోరుతున్నారో, పెద్దపెద్ద జమీందార్లకు, Estate land owners కు ఉండేటటువంటి భూములను, అక్రమంగా అన్యాయంగా కాజేసుకొన్నటు వంటి భూములను, తిరిగి సాగుకాని ప్రజలకు సంక్రమింపజేయాలని ఎవరైతే కోరుతున్నారో, వారంతా దీనిని Select Committee కి పంపించాలనే సూచనను ఏమాత్రం ఆమోదించవద్దని నేను విజ్ఞప్తిచేస్తున్నాను. దీనిని తక్షణమే, here and now శాసనంగా చేయించాలని కోరుతున్నాను. అనవసరంగా ప్రభుత్వపు డబ్బు ఖర్చుపెట్టవద్దని నేను విజ్ఞప్తిచేస్తూ ఈ బిల్లును వెంటనే, "to be taken into consideration" అనేవరకు తీసుకొని "to be referred to the Select Committee" అనేది వదలివేయాలని, దీనిని Select Committee కి పంపించవలసిన అవసరం లేదని, దీనిని ఒకగంటో, రెండుగంటలో clause by clause చర్చచేసి చట్టము అయ్యేటట్లు చేయవలసిన అవసరమున్నదని తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ జీ. యల్లమందారెడ్డి.—అధ్యక్షా ఇప్పుడు వెంకటేశ్వర్లుగారు ఈ బిల్లును ఎందుకు Select Committee కి పంపకూడదో వివరించి చెప్పారు. ఈ సందర్భంలో, మీ ద్వారా ప్రభుత్వానికి 1, 2 విషయాలు మనవిచేయదలచుకున్నాను. ముఖ్యంగా ఎస్టేటు సవరణకు సంబంధించి అనేక రోజులనుంచి ప్రజలు ఆందోళనచెందుతున్నటువంటి విషయాలు రోజురోజుకు వాళ్ళకు తెలియవస్తూఉన్నాయి. ఎప్పుడైనా గతితప్పి ప్రభుత్వము అనుకొన్న ఒక సవరణ గనుక అసెంబ్లీకి తీసుకువచ్చినట్లయితే, దానికి తొందరతొందరగా పనిచేయక దానిని Select Committee కి పంపించడమో, లేక ఇంకొక కమిటీని నియమించడమో చేస్తూ ఈ రకంగా వివిధ రూపాలలో దానికి నీళ్లుతాపి ప్రజలకు జరుగవలసిన సహాయము జరుగకుండా పోతున్నదనే సంగతి తమకు కూడ తెలుసు. కనుక ఈ ఎస్టేట్లకు సంబంధించిన విషయాలు చాలా తీవ్రంగా, జాగ్రత్తగా, పరిశీలించాలని నేను మనవిచేస్తున్నాను. ఎందువల్లనంటే, ప్రభుత్వములో కార్యదర్శులు అనేక సందర్భాలలో మీ దగ్గరకు రావచ్చు, అప్పుడు మీరు వేసే orders వల్ల మా కొంపలు అంటుకుపోతాయని మనవిచేయదలచుకొన్నాను. ఈ సందర్భాలలో 1, 2 విషయాలు మనవిచేస్తున్నాను. ఎస్టేట్ల రద్దు చట్టములో ఎస్టేటు గ్రామాలలో ప్రభుత్వము కంచల పుల్లర్లు మూడు సంవత్సరాల తరువాత వసూలుచేయకూడదని నిర్దేశించింది. కాని ప్రభుత్వానికి అవసరం వచ్చినట్లయితే ఆ చట్టాలు అనేవి చూడరు ఈ విషయాన్ని ఇదివరలో రెవిన్యూమంత్రిగా ఉన్న చంద్రమౌళిగారి దృష్టికి అనేకసందర్భాలలో తీసుకువచ్చాను. ఎస్టేట్ల రద్దు చట్టము ప్రకారంగాని లేక గ్రామ న్యాయం ప్రకారంగాని, రైత్వారీ విధానం ప్రకారంగాని, ఏ విధంగా చూచినప్పటికినీ, ఎస్టేట్లు ఒకసారిరద్దు అయిపోయిన తరువాత, అక్కడ ఉండే రైతాంగం ఒక ప్రక్కన forest Department వారికి పుల్లర్లు కడుతూ రెండవ పైపు కంచలు వేసే పద్ధతి ఏమాత్రం కూడా సబబు కాదు అని వాదాప్పు

మూడు సంవత్సరాలనుంచి ఆందోళనచేస్తూవచ్చాము. అంతేకాకుండా, రెవిన్యూమంత్రిగారికి ఈ విషయం స్పష్టంగా నచ్చచెప్పి అనేక సందర్భాలలో కావలసినటువంటి దాఖలాలుకూడా చూపించాము. అంతేకాకుండా నెల్లూరు జిల్లా Planning Board లో తీర్మానంకూడా చేసి పంపించాము. అప్పుడు మంత్రిగారు ఈ సవరణగురించి విచారిస్తామని దానికి సంబంధించి ఒక stay order ఇచ్చారు. కాని ఎన్నికల సందర్భంలో, ఆ stay ఎందుకుఇచ్చారు, అని దానిని గురించి ఏమి విచారణ లేకుండా ఆ stay ను రద్దుచేశారు. ఆ stay order ను రద్దుచేస్తూ, గడ్డి లేకపోయినా ఏమి లేకపోయినా ఆ గ్రామాల మీద పడి పుల్లరులు వసూలుచేయాలని ప్రభుత్వ ఉద్యోగస్థులు ఒత్తిడిచేస్తున్నారు. అంటే ఈ ప్రభుత్వము నిద్రపోతున్నదో, కళ్లు మూసుకున్నదో అర్థం కావడంలేదు. ఇదీ నాకు చాలా విచారంగాఉన్నది. ఒక మంత్రిగారు ఒక stay order ఇచ్చిన తరువాత, ఎందుకు ఆ stay ఇచ్చారు అనేది సంపూర్ణంగా ఆలోచించిన తరువాతనే అవసరమైతే ఆ stay రద్దుచేయవలెనేగాని ప్రభుత్వము యొక్క కార్యదర్శి ఆ copy ఏదో తీసుకువచ్చి చూపించినంత మాత్రంచేత ఆ stay ని రద్దుచేయడం అంటే, దానివలన వచ్చే ఫలితాలు ఏవిధంగా ఉంటాయో మంత్రిగారు ఆలోచించవలెనని మనవిచేస్తున్నాను. ఈరోజు కూడా పుల్లరులు వసూలుచేస్తూ కంచలు వేలము వేయాలని రెవిన్యూ డిపార్టుమెంటువారు వ్రాస్తున్నారు. ఇది కేవలము చట్టవిరుద్ధము. ఎస్టేట్ల రద్దు చట్టములో ఆ చట్టము అమలులోకి వచ్చిన మూడు సంవత్సరములవరకు మాత్రమే Miscellaneous Heads క్రింద అటాంటి కంచర్లకు పుల్లరులు వసూలుచేయాలని, ఆ తరువాత వసూలుచేయకూడదని రైత్వారీ గ్రామాలలో రైతులకు ఎటాంటి హక్కులు ఉంటాయో జమీందారీ ప్రాంతాలలో కూడ రైతాంగానికి ఆ హక్కులే ఉండాలని స్పష్టంగా నిర్దేశించబడింది. ఈ నాడు రైత్వారీ గ్రామాలలో కంచల పుల్లర్లులేవు. కాని Forests ఏవైనా ఉన్నట్లయితే, లేక కంచలు ఏవైనా ఉన్నట్లయితే పుల్లరి Permits system క్రింద వసూలుచేయడం జరుగుతూంది, ఆ నాడు ఇంగ్లీషువారి క్రింద ద్వంద్వ ప్రభుత్వము ఉన్నదని అనుకొంటే, ఇప్పుడు మన ప్రభుత్వములో కూడా ద్వంద్వ ప్రభుత్వము విచ్చలవిడిగా గ్రామాలలో జరుగుతూంది. Forest Department వారు వచ్చి మీరు పశువులకు పుల్లరి కడతారాలేదా, లేకపోతే పశువులను దొడ్డిలో పడవేయమంటారా అని వాళ్లు బెదిరిస్తారు. వాళ్ల ఒత్తిడికి తట్టుకోలేక పుల్లరి కడుతున్నారు. తరువాత మరుసటి నాడే తాశీల్దారో లేక రెవిన్యూ ఇన్స్పెక్టరోవచ్చి, మీ గ్రామాలలో ఉండే పశువులు మా పోరంబోకులలోనో, మా Communal land లోనో మేస్తున్నాయనో లేకపోతే మా ఏటిలో నీళ్లు తాగిపోతున్నాయనో అంటూ, కనుక తప్పనిసరిగా కంచలను వేలము పెట్టవలసి యుంటుందని రెండవ వైపు రెవిన్యూ డిపార్టుమెంటువారు వసూలుచేస్తున్నారు. ఈ రకంగా మూడు సంవత్సరములనుంచి జరుగుతున్నది. ఈ విషయం మూడు సంవత్సరములనుంచి ప్రభుత్వ దృష్టికి తేబడుతున్నది. గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన D.O. letter వ్రాయమంటే, ఆ విధంగానే వ్రాయడం జరిగింది. మహజర్లు పంపుకోవడం జరిగింది". అసెంబ్లీలో 74 సెక్షను క్రింద మంత్రిగారి దృష్టి ఆకర్షించడం జరిగింది, memorandum లు, deputations ఇవన్నీ అయినాయి. ఇవన్నీ జరిగిన తరువాత, కట కడకు

Stay ఇస్తే, దానికి ఒక చట్టాన్ని అమలుజరుపడానికిగాని, లేకపోతే చట్టము ఏరకంగా ఉన్నదని పరిశీలించడానికి గాని ఈ నాడు ఏమాత్రము చర్యతీసుకోవడములేదు. దీనివల్ల, ఈ నాడు నెల్లూరు జిల్లాలో కనిగిరి, దర్శి, వెంకటగిరి, పొదిలి, taken over villages లో చాలా గందరగోళంగాఉన్నది ఒకవైపు forest ఉద్యోగస్తులు, రెండవ వైపు రెవిన్యూ డిపార్టుమెంటు ఉద్యోగస్తులు, తుగ్లక్ ప్రభుత్వము లాగా, మాకిస్తావా లేదా అని రైతులను బాధించడం జరుగుతున్నది. గనుక ఈ విషయం ప్రభుత్వము తప్పకుండా ఆలోచించవలెనని నేను కోరుతున్నాను.

శ్రీ ఓబులరెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు ఈ విషయం ఫారెస్టు డిపార్టుమెంటు దృష్టికి తీసుకురాబడింది. ఫారెస్టు డిపార్టుమెంటువారు కూడ, రెండు విధాల పుల్లరీ వసూలుచేయుట సరికాదని రెవిన్యూ డిపార్టుమెంటుకు వ్రాశారు. మంత్రులు వారి విచారణలో సరైనదని ఒప్పుకున్నారు. కాని ఈ నాటివరకు అదీ అమలుచేయుటలేదు. ఎస్టేటు లాండ్ చట్టములోపల ఉన్న మంచి విషయాలు అమలుజరిపి రైతాంగానికి లాభాలు సమకూర్చటానికి ప్రభుత్వం ఎందుకు పూనుకొనుటలేదో మాకు అర్థంకావడంలేదు. ఇది చూస్తే మాకు ఆశ్చర్యం వేస్తోంది. ఏదైనా మంచి విషయం చట్టంలోఉంటే దానిని అమలుజరుపరు. మంచి విషయం ఏదైనా మంత్రివర్గం మనస్సులో పుట్టితే దానిని వాయిదావేస్తున్నారు ఇది ఈ ప్రభుత్వవిధానం. 1952లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డ తరువాత అసెంబ్లీలో బిల్లువస్తే వాయిదావేశారు. వాల్తేరులో అసెంబ్లీ సమావేశం జరిగినప్పుడు, బిల్లు రెవిన్యూ మంత్రిగారు సర్క్యులేట్ చేశారు, బిల్లు వస్తుందని ఎజండాలో వ్రాశారు కాని ఆనాడు డిప్యూటీ స్పీకరు Sinedie అని వాయిదావేశారు. మళ్లీ ఈనాడు ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని అడుగుతున్నారు. పైకా బిల్లు తెచ్చి, అందులో 20 క్లాజులేఉన్నాయి, త్వరగా పాస్‌చేయమని మంత్రిగారు అంటారు; వెంకటరావుగారు సేల్సు టాక్సు బిల్లు తెచ్చి86 క్లాజులుఉంటే, రేపో ఎల్లుండో పాస్ చేయాలంటారు. కాని ఈ బిల్లులో సెక్షన్ 9 క్రింద, 3 క్రింద కొద్ది సవరణ ఉంటే సెలెక్టు కమిటీకి పంపిస్తామంటున్నారు. అప్పీలు చేసుకొనుటకు గవర్నమెంటుకు అధికారంఉన్నది. దీనికి పెద్ద వాదోపవాదాలు లేవు, న్యాయ శాస్త్రజ్ఞులువచ్చి interpretation యివ్వవలసిన అవసరంలేదు, ప్రభుత్వం యిచ్చే నష్టపరిహారం తగ్గించటానికి, రైతుకు హక్కు భంగం అయితే అప్పీలుచేసుకొనటానికి హక్కు కావాలనే విషయానికి—ఇటు ప్రతిపక్షం సహకరించి సంతోషాన్ని ప్రకటిస్తూ దీనిని పాస్ చేయాలంటే "కాదు, కాదు" తరువాత ఆలోచనచేసుకొని చెప్తాం, సెలెక్టు కమిటీకి పంపిస్తాం, అని నీళ్లు కార్చి చెత్త బిల్లుగా తయారుచేస్తూ దీనిని హర్షించమంటారు. ఈ విధానాన్ని హర్షించలేకుండా ఉన్నాము. ఎప్పుడైనా సరే ప్రజలకు వినియోగపడే విషయాలతో వెనక్కు తిరగకూడదు. రెవిన్యూ మంత్రి రంగారెడ్డిగారితో నేను సవినయంగా మనవిచేస్తున్నాను. రెవిన్యూ డిపార్టుమెంటు చాలా చిక్కులతో కూడుకొని ఉన్నది. తెలంగాణా, ఆంధ్ర కలవడంతో రెవిన్యూ డిపార్టుమెంటు వివిధశాఖలతో, వివిధ రూపాలతో కూడుకొని ఉన్న విషయం మంత్రిగారు తప్పకుండా గుర్తించాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. Taken over estates ఉన్నాయి, ఈనాములున్నాయి, అక్కడ, యిక్కడ అనేక రకాలుగా కూడ ఆర్థిక విధానం ఉన్నది. ఇవన్నీ సమన్వయం చేసుకొని ఒక సమగ్రవిధానం రూపొందించుకొని ముందుకు పోవాలనుకుంటున్నాము. అక్కడ రైతాంగానికి ఉండే హక్కు భుక్తాల

విషయంలో మంత్రిగారు జాగ్రత్తగా ఆలోచించకుండా కేవలం ప్రభుత్వ డిపార్టుమెంటునుంచి సెక్రటరీ తెచ్చిన కాగితాలమీద చర్యతీసుకొంటూ పాస్‌చేస్తే మా రైతాంగం కుటుంబాలు నిలువునా కూలిపోతాయనే మాట వాస్తవం. అందువల్ల, దయచేసి జాగ్రత్తగా ఆలోచించి చేయమని కోరుతున్నాను. అందరినీ సంప్రదించి కమ్యూనిస్టు యమ్. ఎల్. ఏ. లను, కాంగ్రెసు యమ్. యల్. ఏ. లను సంప్రదించి, సమస్యలు అవగాహనచేసుకొన్న తరువాత ఈ ఎస్టేట్సు విషయంలో డిపార్టుమెంటు సెక్రటరీ తెచ్చిన కాగితాలమీద ఏ ఆర్డరు అయినా పాస్‌చేయండి. ఆ రకంగా చేయకపోతే నష్టంవస్తుంది. దానికి మేము బాధ్యులం కాజాలము ప్రభుత్వమే తప్పకుండా బాధ్యులాలు అవుతుంది. కంచెల విషయంలో ద్వంద్వార్థంగా ఇటు ఫారెస్టు డిపార్టుమెంటు అటు రెవిన్యూ డిపార్టుమెంటు కలసి ప్రజలనుంచి వసూలుచేస్తున్నారు. కొన్ని జిల్లాలలో నాలుగయిదు తాలూకాలలో ఆ ప్రకారం జరుగుతున్న విధానానికి స్వస్తిచెప్పాలి. కమ్యూనిస్టు పార్టీ తరఫునే కాకుండా కాంగ్రెసుపార్టీ తరఫున గెలిచిన శాసనసభ్యులు కూడా ఏకగ్రీవంగా అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపారు. మళ్ళీ పంపుతున్నాము. ఈ ఎస్టేటు లాండ్సు బిల్లు సవరణ విషయంలో ప్రభుత్వం చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుందని సమస్యలు క్షుణ్ణంగా పరిశీలిస్తుందని ఆశిస్తూ, దీనిని సెలెక్టు కమిటీకి పంపకుండా తక్షణమే పాస్ చేయాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాల నాయుడు : (తవనంపల్లి)—అధ్యక్షా, ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలనే సూచనను నేను బలపరుస్తున్నాను. ఎందుకంటే సెటిల్‌మెంటు ఆఫీసర్లు రెండు నిర్దిష్టమైన విభిన్నమైన సమస్యలు పరిష్కరించి ఉన్నారు. ఒకటి గ్రామాలకు సంబంధించి అది ఎస్టేటు గ్రామం అవుతుందా కాదా అనే సమస్యనుగురించి అయివున్నది. రెండవది వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు కమ్యూనల్ లాండ్సుగురించి, అవి కమ్యూనల్‌లాండ్సా, లేక ప్రైవేట్ లాండ్సా అని. చాలాచోట్ల సాముదాయక భూములు ప్రైవేటులాండ్సు అని ప్రకటించబడి తీర్మానం అయి ఉండినది నిజమే. వాటి విషయమై retrospective effect అని వుంటేనే సరిచేయటానికి వీలుండేది. ఆ విధంగా ప్రభుత్వానికి అధికారం యిస్తేనే ఆ భూముల విషయంలో ప్రభుత్వ జోక్యం కల్పించు కొనుటకు వీలుండేది. అందువల్ల వెంకటేశ్వర్లుగారుకూడా మరల ఒకసారి ఆలోచన చేయాలి. ఒక శాసనంలో వున్న దానికి ఎవరేమీ వ్యాఖ్యానం చెప్పినా, కోర్టుకు వెళ్ళినప్పుడు ఆ వ్యాఖ్యానంతో నిమిత్తంలేదు. కోర్టు యొక్క నిర్ణయమునకు అందరూ బద్ధులు కావలసినదేగాని, మంత్రులుగాని, M.L.A. లు గాని చేసిన వ్యాఖ్యానాలు అక్కడ నిలవవు. అందువల్ల retrospective effect అని వుంటే ప్రైవేటు లాండ్సును కమ్యూనల్ ల్యాండ్సుగా మార్చటానికే కాకుండా రైతులకు అనుకూలమైన తీర్మానాలు గ్రామాల విషయంలో మరల revoke చేయటానికి వీలుంటుంది. అలాంటి అధికారం ప్రభుత్వమునకు యివ్వడం వీలే కాబట్టి క్లిష్టమైన సమస్యలు సమగ్రంగా చర్చించి సక్రమమైన నిర్ణయం చేస్తే తప్ప రైతులకు రానున్న కష్టములు మరల ఎదుర్కొనుట కష్టం కాబట్టి ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపి సమగ్రంగా చర్చ జరిపించటం మంచిదని దానిని నేను బలపరుస్తున్నాను.

శ్రీ బి. శంకరయ్య :—అధ్యక్షా, ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని రాజగోపాల్ నాయుడుగారు చెప్పారు. ఇదివరకే సెటిల్‌మెంటు ఆఫీసరు విచారణ చేసిన తరువాత, ఏ జమీం

దారులకో, లేక యింకా ఎవరికో గ్రామ సాము దాయక భూములు యిచ్చినటువంటి విషయమే కాదు, ఎవరైనా ప్రైవేటు వ్యక్తులకు, రైతులకు సంబంధించిన విషయాలు కూడా యిప్పుడు తిరగ తోడటానికి వీలుంటుందని రాజగోపాలనాయుడుగారు చెప్పారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—గ్రామాలు ఎస్టేట్సు అవునా కాదా అనే విషయంలో కూడా ఎస్టేట్సుగా డిక్లేరు అయినవి ఈ Retrospective effect తో revoke చేయుటకు వీలున్నది. కాబట్టి దానిని సావధానంగా ఆలోచించాలని కోరుతున్నాను. Clarification చాలా అవసరం. అందువల్ల ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపుట మంచిది.

శ్రీ బి. శంకరయ్య :—ఎస్టేటు అవునా కాదా అనే విషయంగాని, ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన భూముల విషయంలోగాని అప్పీలు చేసే విషయం దీనిలోలేదు. గ్రామ సాము దాయక భూముల విషయంలోనే ఎవరికైనా జమీందార్లకుగాని, శ్రోత్రీయదార్లకుగానీ, యిచ్చినవాటి విషయంలోనే యిప్పుడు ప్రభుత్వం అప్పీల్ చేస్తానని చెబుతున్నది. ఇప్పుడు ఉన్న బిల్లులో, ఇంకా ఏదైనా రైతులకు నష్టకరంగా ఉండే విషయాలుంటే సవరణ యివ్వవచ్చును. దాని విషయం ఇక్కడ చర్చ జరపవచ్చును. ఇది పెద్ద బిల్లు అయి ఎక్కువ క్లాజులుంటే, దానిని సెలెక్టు కమిటీలో కొంతమంది కూర్చొని చర్చించుట అవసరమే. కాని దీనిలో రెండు విషయాలే వున్నాయి. ఇందులో రైతులకు నష్టం అయ్యేటట్లు భావిస్తే ఇక్కడే సవరణలు యివ్వవచ్చును. చర్చ జరుపవచ్చును. నెల్లూరు జిల్లాలో సగం గ్రామాలు ఎస్టేట్సుక్రింద శ్రోత్రీయ ఇనాములుగాని, జమిందారీ ఎస్టేట్సుగాని ఉన్నవి. అవి రద్దుచేసి గవర్నమెంటు తీసుకొన్న తరువాత అనేక గ్రామాలలో సాముదాయక భూములు లేకుండా పోయినాయి. ఇదివరకు సెంటుభూమిలేని వారు, వెంకటగిరి జమీందారువంటివారు, వేల ఎకరాలు స్వంత కమతములు పెట్టారు. గ్రామాలలోని సాముదాయక భూములు స్వంత కమతములు చేస్తున్నారు. ప్రజలు మేపుకునే కంచలు, అవన్నీ ప్రభుత్వం నోటిఫై చేస్తారని తెలిపిన తర్వాత పట్టాలు యివ్వటానికి అవకాశం లేకపోయినా, ఆ భూములను బినామీ పట్టాలకిచ్చారు. ఈ విధంగా ఈనాంగ్రామాలలోగాని ఎస్టేటు గ్రామాలలోగాని, వందల కొలది ఎకరాలు—ప్రజలకు సాముదాయక భూములుగా ఉపయోగపడే వాటిలో ఇనాందార్లు, జమీందార్లు స్వంత కమతాలు పెట్టారు. అమ్ముకున్నారు. ఆ సాముదాయక భూములను ఆక్రమించుకున్నారు.

సాముదాయక భూముల విషయములో appeal చేసుకోటానికి ఎవ్వరికిని ఏలాంటి అభ్యంతరము ఉండనవసరములేదు. ఎస్టేట్సు విషయములో చూస్తే, ఇది ఇనాము ఎస్టేటా 1908 వ సంవత్సరము ఎస్టేటా, 1936 వ సంవత్సరము ఎస్టేటా, అనేది చూచినప్పుడు నష్ట పరిహారము యిచ్చే విషయము ఇంకా ఆలోచించాలని అంటున్నారు. ఎస్టేటు అవునా కాదా అనేసమస్య వచ్చినప్పుడు దానితరువాత 1956 వ సంవత్సరములో తెచ్చిన బిల్లు ద్వారాగాని,

తరువాత వచ్చినవాటి ద్వారాగాని, ఇంతవరకు ఏది ఎస్టేటు, ఏది ఎస్టేటుకాదు అని నిర్ణయించటానికి అవకాశము కలగలేదు. అందువల్ల ఈ బిల్లును అయినా త్వరగా ప్యాసుచేయడము మంచిది. బిల్లును ప్యాసుచేసి, యాక్టు అయినంత మాత్రాన, ప్రభుత్వము సంతోషిస్తే చాలదు. దీనిని త్వరలో implement చేయటానికి ప్రభుత్వము శ్రద్ధవహించాలి. కౌలుదారీ చట్టము ప్యాసుచేశాము. అది త్వరలో రూల్సుద్వారా అమలులోనికి తీసుకుని రానందువల్ల భూస్వాములు కౌలుదార్లను ఎంతోమందిని వెళ్ళగొట్టుతున్నప్పటికినీ, ప్రభుత్వము ఊరకున్నది. ఈ విషయములో కౌలుదార్లు పెట్టిన అర్జీలలో ఒకటైనా మా నెల్లూరు జిల్లాలో విచారించనే లేదు. ఇది ఎంతవరకు అమలు జరుగుతున్నది. దీని యొక్క consequential effects ఏమిటి అనేది ప్రభుత్వం గుర్తించి చర్య తీసుకోవడములేదు. ఇనాం బిల్లును ప్రభుత్వము ప్యాసుచేశారు. అందును గురించి ఇనాం రైతులకు ఎన్నోచోట్ల అనేక అన్యాయాలు జరిగినవి. ఇదేవిధముగా ఇప్పుడు ఈ చట్టము ప్యాసుచేసినంత మాత్రాన చాలదు. దీనిని త్వరలో implement చేసి, consequences గుర్తించాలి. ఏదో ప్రభుత్వము అటు ఇనాం రైతులకు, ఇటు కౌలుదార్లకు సహాయము చేస్తారనే ఆశపడితే. నిజముగా వారికి నష్టమే కలుగుతున్నది. ప్రభుత్వం ప్యాసుజేసిన యాక్టులు వీళ్ళకు ఉపయోగపడేటట్లుగా అమలు జరగడములేదు. ఎస్టేట్సు అవి సరిగా నిర్ధారణ కాకపోవడమువల్ల అడవులలోని కర్రలు జమీందార్లు కొట్టించి అమ్ముకుంటూన్నారని ప్రభుత్వ దృష్టికి ఎన్నిసార్లు తెచ్చినను, ఇంత వరకు ఏలాంటి చర్య తీసుకోలేదు కౌలుదారీ చట్టము విషయము చూడండి ఏదో ప్యాస్ చేశారేగాని, అది రూల్సుద్వారా త్వరలో implement చేయక పోవడమువల్ల కౌలుదార్లకు నష్టము కలుగుతున్నది. ఆ యాక్టు క్రింద ప్యాస్‌చేయవలసిన రూల్సు ప్యాస్ చేయటానికి ప్రభుత్వము నాలుగు నెలలు తీసుకున్నది. 1956 వ సంవత్సరములో ఈబిల్లు ప్యాసుచేశారు ప్రెసిడెంటు ఆమోదించడము జరిగింది కాని రూల్సురాలేదు. నిన్నటివరకు విచారిస్తే, మాకు రాలేదని రెవిన్యూ అధికార్లు చెబుతున్నారు. ఇప్పుడు అడిగితే ఇప్పుడున్న staff చాలదు ఇంకా అదనపు staff ను వేయాలని కాలయాపన చేయడము తప్ప మరేమి కనబడడంలేదు. గత శాసనసభ సమావేశములో అడిగితే, ఆనాడు కూడ మంత్రిగావున్న వెంకట్రావుగారు జిల్లాలలో ఉన్న staff కంటె, అదనముగా staff ను వేయబోతామని కూడ చెప్పారు. మొన్నటి బడ్జటు సమావేశము జరిగిన తరువాత అయినా అదనపు staff ను వేశారాఅని అడిగితే, ఇంకా వేయలేదు అని రెవిన్యూ అధికార్లు చెప్పారు. అక్కడవారు చెప్పేదిచూస్తే ఇప్పుడు ఉన్న staff చాలదు, అదనముగా వేస్తేగాని, మేము యీపని చేయలేము, యిప్పటికేమాకు ఎన్నోపనులు ఉండడమువల్ల మాకు తీరిక కాదని అంటున్నారు.

[*Mr. Deputy Speaker in the Chair*]

ఇప్పటికే season అయిపోయింది ఏప్రియల్ నెలలోగా యీమక్తాల విషయము తేల్చకపోతే, మరల భూముల విషయములు అర్జీలు పెట్టుకుంటే, టైము అయిపోయిందని చెబుతారు. పైగా భూములలోనుంచి వెళ్ళగొట్టటానికి వారు ప్రయత్నముచేస్తారు. దీనిని బట్టి ప్రభుత్వము ఏయాక్టు ప్యాస్‌చేసినా, అది త్వరలో అమలులోనికి తెచ్చి, consequences ఏమిటా అని చూడకపోవటము జరుగుతున్నది. ఏ చట్టముకూడ కాలయాపన వల్ల సరిగా అమలు జరగడములేదు. ఇప్పుడు యీబిల్లునుకూడ కాలయాపన చేయటానికి, దీనిని సెలెక్టు

కమిటీకి పంపించాలని ప్రభుత్వము propose చేస్తున్నది. సెలెక్టు కమిటీకి దీనినిపంపిన తరువాత వారుసమావేశమై, అక్కడ చర్చించి, రిపోర్టు పంపినతరువాత, దానిని ప్రభుత్వము పరిశీలించి బిల్లును తయారుచేసి యిక్కడకు తెచ్చి ప్యాసుచేసి, implement చేయ టానికి సంవత్సరములు జరుగుతాయి. ఈ లోగా భూస్వాములు కౌలుదార్లను చేస్తునట్లు, ఈనాం రైతులను కూడ అదే పనిచేస్తారు. గనుక యీబిల్లును యిప్పటికైనా త్వరలో ప్యాస్‌చేస్తే జమీం దార్లు, యీనాందార్లు చేసేటటువంటి భూములను పరాధీనము చేయడము అరికట్టినట్లువుతుంది. రైతులు సాముదాయకముగా అనుభవించే భూములను అన్యాక్రాంతముచేయకుండా యీబిల్లు యీ సమావేశములోనే ప్యాసుచేయాలని కోరుతున్నాను. దీనిని సెలెక్టు కమిటీకి పంపనవసరము లేదని చెబుతూ విరమిస్తున్నాను.

*శ్రీ యల్. లక్ష్మణదాసు : (పాతపట్టణము)—అధ్యక్షా, మిత్రులు కొందరు యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించ నవసరము లేదన్నట్లుగా మాట్లాడుతున్నారు. కాని ఈ యీనాము బిల్లు, ఈనాందార్లు, యీనాం రైతులు గురించి ఒక చరిత్ర అయిపోయింది. 1936 వ సంవత్సర ములో ఈనాందార్లకు యీనాం రైతులకు వారిలో వారికి మధ్య ఒక యుద్ధము ప్రారంభమయింది. ఆనాడు ప్రారంభించిన యుద్ధము యీనాటివరకు ముగియలేదు. కాని యీనాటి బిల్లుతో యిదీ ఆఖరుఘట్టమని, దీనితో యీ యుద్ధము పరిసమాప్తి అయిపోతుందని నేను భావిస్తున్నాను. క్రిందటి సారి మనము కర్నూలులో శాసనసభలో ప్యాసుచేసిన బిల్లును యీనాటివరకు అమలు పెట్టలేక పోతున్నాము. అది ఏ ముహూర్తములో ప్రారంభించబడిందో గాని, దానికి ఏదో ఒక ఆటంకము, చిక్కు కలుగుతునే ఉంటున్నది. ఈనాటి బిల్లును సెలెక్టు కమిటీకి ఎందుకు పంపించాలి, దీనిని యిప్పుడే ఎందుకు ప్యాస్‌చేయకూడదు అని కొంతమంది మిత్రులు అభిప్రాయ పడినప్పటికినీ, యీ బిల్లు గుర్తించి ప్రొద్దున జరిగిన మీటింగులో మేమందరము దీనిని తప్పకుండా సెలెక్టు కమిటీకి కడపటిసారిగా పంపించి, దీనిని క్షుణ్ణముగా చర్చించి final నిర్ణ యాలు తీసుకోవాలని నిశ్చయించినాము.

Mr. Deputy Speaker : ఈ బిల్లుకు సంబంధించి మాట్లాడండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : లక్ష్మణదాసుగారు ప్రొద్దున వారి పార్టీ మీటింగులో జరిగిన విషయాలు చెబుతున్నారు కాబోలు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అదే దీనికి సంబంధముకాదని చెబుతున్నాను.

శ్రీ యల్. లక్ష్మణదాసు : అందువల్ల దీనిని గురించి జాగ్రత్తగా ఆలోచన చేయుటకు సెలెక్టు కమిటీకి పంపిస్తే, దీనిని గురించి సరియైన కట్టుదిట్టములు ఉండేటట్లుగా నిర్ణయాలు తీసుకోవచ్చునని అనుకున్నాము. ఈనాము రైతులపట్ల ఉండేవారి అభిమానులు దీనిని జాగ్రత్త గా గమనిస్తారని మనవి చేస్తున్నాను. ఆ కారణముచేతనే దీనిని సెలెక్టు కమిటీకి పంపించి కడపటి సారిగా, యిక వేరే బిల్లులతో అవసరములేకుండా ఒక బిల్లును తీసుకొని రావటానికి రాబోయే మే నెలలలోనో, జూన్ నెలలలోనో సమావేశమయి, దీనిని పూర్తిగా పరిసమాప్తము చేయాలని ఉద్దేశిస్తున్నాము గనుక, ఈ విషయములో మిత్రులు ఏవిధమైన అపోహపడకుండా దీనిని సెలెక్టు కమిటీకి పంపటానికి అంగీకరించవలెనని కోరుతున్నాను.

శ్రీ కె. వి. యస్. పద్మనాభరాజు :—అధ్యక్షా, ఈ దినము మన రెవిన్యూమంత్రిగారు తీసుకొనివచ్చిన యీ బిల్లు విషయములో దీనిని సెలెక్టు కమిటీకి పంపించవలెననే ఉద్దేశ్యము వెలిబుచ్చారు. ఇది చాలా ప్రధానమైనటువంటి విషయము. నిజమే, ఈ నాడు దేశములో జమీందారీ ప్రాంతాలలో యీనాము రైతులకు సంబంధించిన బిల్లు యిది. ఇది ఈనాటి విషయము కాదు. 1956 వ సంవత్సరము నుంచి జరుగుతున్న సమస్య యిది. 1936 వ సంవత్సరము నుంచి యీనాటివరకు ప్రజాప్రభుత్వము వచ్చింది. అప్పటినుంచి యిప్పటికి నాలుగు అయిదు మంత్రివర్గములు ఏర్పడి రాష్ట్రమును పాలించినవి. అయినప్పటికినీ, యీ మంత్రివర్గములలో ఒకట్నైనా గూడ యీ సమస్యను పరిష్కారము చేయలేక, దీనికి ఏదో Select Committee అనే పేరుతో కాలయాపన జరుగుతూ, అపరిష్కృతముగా నిలబడిపోవటము జరుగుతున్నది. క్రిందటిసారి యీ సమస్యకు సంబంధించిన బిల్లుకు ప్రభుత్వం సెలెక్టు కమిటీని ఏర్పాటుచేసింది. అందులో లక్ష్మణదాసుగారు రాజగోపాలనాయుడుగారు కూడ మెంబర్లు. వీరు యిద్దరికి యీ విషయమునుగురించి పూర్తిగా తెలుసునను కుంటాను. వారు యీ సమస్యను గురించి కొద్దోగొప్పో అనుభవమును సంపాదించారు. గతసారి సెలెక్టు కమిటీలో వారు నేనుకూడా సెలెక్టు కమిటీలో మెంబర్లమే. అందులో యీ యీనాములను గురించి ఏ ఏ పరిస్థితులు ఉంటున్నవో కూడ వారికి పూర్తిగా తెలుసు. అటువంటి వారు యీనాడు మరల దీనిని సెలెక్టు కమిటీకి పంపించవలెను, అందులో చాలా చికాకులు వచ్చి వున్నవి, అవి యీసారి సెలెక్టు కమిటీలో సరి చేసుకోవలసి వుంటుంది, యీసారి అయినా దీనిని పరిసమాప్తము చేయాలి, గనుక దీనిని సెలెక్టు కమిటీలో చర్చించటానికి పంపండి అని చెప్పడము చాలా ఆశ్చర్యమును కలుగజేస్తున్నది. లక్ష్మణదాసుగారు యీ విధముగా చెప్పడము యీసారికాదు, ఏనాడు యీ సమస్యకు సంబంధించి బిల్లు వచ్చినను, దీనిని సెలెక్టు కమిటీకి పంపవలెననే చెబుతారు. ఈనాము రైతుల యిబ్బందులు అన్నవారికి తెలియకపోలేదు. అందులో ముఖ్యంగా విశాఖపట్టణము, శ్రీకాకుళం జిల్లాలో యీనాము గ్రామాలు అనేకములున్నవి. వారు ఆ జిల్లాల వారే. గనుకవారికి ముఖ్యముగా తెలిసియుండవచ్చును. క్రిందటిసారి కళావెంకటావుగారు యీ కమిటీలో మాట్లాడుతూ యీనాముల గురించి ఆనాటి బిల్లును పూర్తిచేసేముందు separate గా ఒక బిల్లును అన్ని విషయాలు వచ్చేటట్లుగా తీసుకొని వద్దాము, అది యీ కర్నూలు శాసనసభ ఉండగానే పూర్తి చేయవలసి ఉంటుంది అని చెప్పా, అది ఆంధ్రరాష్ట్రము మారకముందే పూర్తి అయిపోతుందని ఆశించాము. కర్నూలు సమావేశములు అయిపోయినవి, ఆంధ్రరాష్ట్రము మారింది, యిప్పుడు మనకు ఆంధ్ర ప్రదేశ్ అనే పేరుతో విశాలాంధ్ర ఏర్పడింది. ఇంతకాలము జరిగినను యీ యీనాములను గురించి ప్రభుత్వానికి ఏ ఒక్క ఆలోచనగూడ కుదరలేదు. అందులో ఉండే చిక్కు సమస్యలు తెలుసుకోలేకపోయి, మరల యీనాడు ఒక బిల్లు తెచ్చి దీనిని సెలెక్టు కమిటీకి పంపించవలెనని చెబుతున్నారు. కమిటీలో వచ్చే విషయములు, అక్కడ జరిగే నిర్ణయములు, అభిప్రాయాలు ఏమిటో లక్ష్మణదాసుగారికి, రాజగోపాలనాయుడుగారికి తెలుసును. యినాములను గురించిన చరిత్ర మనదేశములో ఏ విధముగా వున్నదో, దానియొక్క అవసరములు యేమిటో గూడ ఒక్కసారి జ్ఞాపకము తెచ్చుకోమని వారిని కోరుతున్నాను. అందుచేత అటువంటి పరిస్థితులు తీసుకుని రావద్దని నేను వారికి మనవిచేస్తున్నాను. ఇప్పటికే యీ సమస్య అపరిష్కృతముగా నిలబడి

పోయి కాలయాపన అయిపోయింది. విశాఖపట్టణము, శ్రీకాకుళము జిల్లాలలోని యినాము గ్రామములు ఎన్ని ఉన్నవో, అందులో మరమ్మతులు కాకుండా ఎన్నిబావులు ఎంతకాలమునుంచి పడి ఉన్నవో లక్ష్మణదాసుగారికి తెలియదా అని అడుగుతున్నాను. ఆ బావుల మరమ్మతు త్వరలో బాగుచేయించే ఏర్పాటు చేయించవలెననే అవశ్యకతను గుర్తించవలసి ఉన్నది. ఈ బిల్లును త్వరలో ప్యాసుచేస్తేనే గాని, యినాముల సమస్య పూర్తిగా పరిష్కృతము కానేరదు. దీనిని సెలెక్టు కమిటీకి పంపించడమంటే, యిది అనవసరమైన కాలయాపననే చెప్పక తప్పదు. బావులు మరమ్మతులు లేక పాటలుపోయి యినామురైతులు నానా అవస్థలు పడుతుండంటే, ఆ విషయము త్వరలో పరిష్కారము చేసే బదులు యింకను యీ బిల్లును సెలెక్టు కమిటీ అనే పేరుతో కాలయాపన చేయుట సమంజసముగా లేదు. సెలెక్టు కమిటీకి పంపించటమనే ప్రతిపాదనను బలపరుస్తున్నారంటే శోచనీయముగా ఉన్నది. అందుచేత ఏ పరిస్థితులలోనూగూడ దీనిని Select Committee కి పంపనవసరము లేదు. ఒకవేళ అంతగా దీనిని సెలెక్టుకమిటీకి పంపవలసిందేనని తీర్మానించేటట్లైతే ఒక్క సలహాయివ్వదలచాను. మన అధ్యక్షుల వారు యీ సమావేశము యీనెల 20వ తేదీవరకు జరుగుతుందని చెప్పారు. అలాంటప్పుడు సెలెక్టుకమిటీనిత్వరలో ఏర్పాటు చేసి, రెండుమూడుదినములలోనే సమావేశములు రిపోర్టు తెప్పించుకుని యీ బిల్లును ప్యాసుచేయటానికి ఆమోదించవచ్చునుగదా. దినమున మనము సాయంత్రం 2–30 గంటలకు సమావేశమవుతున్నాము. ప్రతిదినము 2 గంటలవరకు సెలెక్టు కమిటీ సమావేశములు జరుపుకోవచ్చు. అలాచేస్తే, చాలా సంతోషకరము. ఆ విధంగా కాకుండా లక్ష్మణదాసుగారు దీనిని సెలెక్టుకమిటీకి పేస్తే అది ఎప్పుడో ఏమే మాసముకాక పోతే, జూన్‌కావచ్చు, 1958 వ సంవత్సరము కావచ్చు, 1959 సంవత్సరము కూడ కావచ్చు. అది అట్లాగే ఏండ్ల తరబడి జరిగిపోయే అవకాశము ఏర్పడక తప్పదు. కాబట్టి సెలెక్టుకమిటీ అనే అలోచన సరియైనది కాదని నా అభిప్రాయము.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్:—On a point of information Sir, యినాముల విషయంలో నా మిత్రులకంటె నేను ఎక్కువ ఆతృతలోనే ఉన్నాను. రేపు 20వ తేదీ లోగా చేసుకోవడం మంచిదేగాని May లో ఎలాగా సమావేశం అవుతాము గనుక అప్పుడు పూర్తి చేసుకుందా మనే ఉద్దేశ్యంతో చెప్పాను. మొట్టమొదట ఇనాం సమస్యను తీసుకొచ్చినది కాంగ్రెసు వాళ్ళే. ఈ నాడు వాళ్ళలో కూడా చాల ఆతురత ఉన్నది. ఎన్నిసార్లు తీసుకు వచ్చినా working లో చాల అవకతవకలు ఉంటున్నాయి. కోర్టులలో జరుగుతున్న వ్యవహారాలు తెలుసుకున్న పద్మనాభరాజు గారే సభ్యులను ఈ విధంగా నిందించడం సబబుకాదు. ప్రభుత్వము ఎప్పటి కప్పుడు ఈ బిల్లుకు amendments తెస్తూనే వున్నది. దీనిపట్ల ప్రత్యేకమైన శ్రద్ధ పూనుకుని ప్రభుత్వము వెంటనే చేయాలనే మా ఉద్దేశ్యము. అందుచేత ఆ విషయంలో ఎటువంటి అపోహ పడనక్కర లేదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— Point of Submission Sir, ఈ విధంగా ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో మరొకరు లేచి ఐదు నిమిషాలసేపు ఉపన్యాసం ఇచ్చినట్లయితే, అలాంటి అవకాశం అందరికీ కూడా యివ్వమని అడగాల్సి వుంటుంది.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :—వారు అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—వారిని ప్రశ్న అడగలేదండి.

*శ్రీ కె. ఎ. యస్. పద్మనాభరాజు :—అధ్యక్షా, సభ్యులు లక్ష్మణదాసుగారు నన్ను అపార్థం చేసుకున్నారు. నేనేమీ వాటిని నిందించలేదు. Inams విషయంలో నాకంటె వారికి చాలా అనుభవం ఉన్నదని చెప్పారు. నిజమే, నేనుకూడా ఒప్పుకుంటాను. కాని అటువంటి అనుభవశాలి, ప్రజలకు ఉన్నటువంటి కష్టాలను తెలుసుకొన్నటువంటివారు ఏవో కొన్ని ప్రత్యేకమైన రాజకీయ కారణాలకు లొంగి పోకుండా ప్రజల భవిష్యత్తును, రైతులయొక్క భవిష్యత్తును కోరాలని వారిని నేను కోరుతున్నాను తప్పితే నింద అనేటటువంటిది ఏమీ లేదు. ఆ విధంగా వారు అపార్థము చేసుకోవద్దని కూడా కోరుతున్నాను.

ఇప్పుడువున్న పరిస్థితి ఇది. దీనిమీద ఉపన్యాసాలు యివ్వడానికి చాలామంది సిద్ధంగా వున్నారు. మన శాసనసభలోనే కాదు. యినాములు విషయం లో అనుభవము కలిగినటువంటి వారు కూడా దీని మీద ప్రత్యేకమైన articles, reports అన్ని publish చేశాను. జరగవలసినదంతా కూడా జరిగింది. వీటన్నిటిని ఆధారంగా చేసుకొని ఈ శాసనసభ పూర్తి అయ్యే లోపుగానే ఒక కమిటీని వేసి పూర్తి చేయం గాని ఎప్పుడో మళ్ళీ ఈ శాసనసభలో లేకుండా, ప్రత్యేకంగా Select Committee కి వేసి, May నెలకో, June నెలకో పొడిగించడం అనేది ఏమాత్రం మంచిది కాదని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి : (నందికొట్కూరు–జనరల్)—అధ్యక్షా, ఈ బిల్లు Select Committee కి పోవలసిన అవసరం చాలా వున్నదని భావించే వారిలో నేను ఒకడిని. ఈ రోజు ప్రతి పక్ష సభ్యులు చేసినటువంటి ఉపన్యాసాలను బట్టి చూస్తే ఈ బిల్లును ఇప్పుడే చట్టంగా చేయవలెననే ఆదుర్దాను వారు కనపరుస్తున్నారు. ఈ బిల్లులోని ప్రతి clause ను కూడా నిశితంగా పరిశీలించి, దానికి ఏవిధమైనటువంటి వ్యాఖ్యానాలు తీసుకొని రావచ్చుననే విషయాన్ని కూడా ఒకసారి గుర్తుకు తెచ్చుకోవలసిందిగా వారిని కోరుతున్నాను ఈ బిల్లును న్యాయవాదులకెవరికైనా చూపించి ఈ బిల్లులో ఉన్నటువంటి పదజాలముల యొక్క వ్యాఖ్యానం ఏమిటో చెప్పండి, objections and reasons లో చెప్పినటువంటి సూత్రాలను ఈ బిల్లుయొక్క section తీసుకొని వస్తుందా? లేదా అని వారిని ఒకసారి సలహా అడిగితే objections and reasons లో వున్నటువంటి ఆదర్శాలు sections లో లేవని ఆ section వేరేవిధమైనటువంటి వ్యాఖ్యానానికి తావు యిస్తున్నవని తప్పక చెప్పగలరు. దీనికి ఉదాహరణగా objections and reasons లో కట్టకడపటి పేజీలో మూడు వాక్యాలు మాత్రం చదివి అవి section లో ఏవిధంగా రూపొందినాయో చూడమని వారిని కోరుతున్నాను.

కట్టకడపట 6వ పేజీలో.........

"It is found that ordinarily ryots do not contest the land-holders' claims, particularly when such claims relate to communal lands in respect of which they may be unaware of the landholders

rights therein. Even if the ryots desire to contest such claims they may not have the financial resources necessary for the purpose. It is, therefore considered that the Government should have the power to prefer an appeal against the decision of the Settlement Officer under section 15 (1) and that such appeals should be preferred within one year from the date of the decision or if the decision was given before the Bill comes into effect, within one year from the commencement of the Amendment Act. New sub-section (2) (a) inserted by clause 3 of the Bill makes the necessary provision for the purpose." అనిఉంది.

దీనిని చదివి ఈ objections and reasons లో సూచించినటువంటి దానిని అది తీసుకొని వస్తుందా? లేదా అనే విషయాన్ని గమనించవలెనని వారిని కోరుతున్నాను.

New sub-cluase (3) పరిశీలిస్తే ఈ విధంగా వున్నది.

"(2) (a) Against a decision of the Settlement Officer under sub-section (1), the Government may, within one year from the date of the decision or if such decision was given before the commencement of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Act, 1957 within one year from such commencement and any person aggrieved by such decision may within two months from the date of the decision or such further time as the Tribunal may in its discretion allow, appeal to the Tribunal; and its decision shall be final and not be liable to be questioned in any Court of Law".

అదేవిధముగా Clause (2) కూడా Objections and reasons లో స్పష్టపరచినటువంటి ఆదేశాలు, ఆదర్శాలు దానిలో రూపొందింపబడలేదని స్పష్టముగా అర్థం అవుతున్నది. ప్రతిపక్ష సభ్యులు ఆ ఆదర్శాలు, అభిప్రాయాలు వెల్లడి అగునట్లుగాఏవైనా amendments తీసుకొచ్చారేమోనని నేను ఇక్కడకు వచ్చినప్పుడు ఆదుర్దాగా పరిశీలించాను గాని అటాంటి amendments ఏవి వారు తీసుకు రాలేదు. ఈ విధంగా ఆదర్శాలలో ఒకటి చెప్పి, వేరేవిధమైనటువంటి వ్యాఖ్యానాలకు తావు తీస్తున్నటువంటి ఈ పదజాలముతో నిర్మింపబడినటువంటి ఈ section కోర్టులకు పోతే ఏవిధమైనటువంటి అనర్థాలకు దారి తీస్తుందో ఊహించుకొని దానిని సరిగా రూపొందించవలెననే ఉద్దేశ్యముతోనే సెలెక్టు కమిటీకి పంపించవలసిందని మేము అందరము కూడా రెవిన్యూ మంత్రిగారికి మా అభిప్రాయము తెలియజేశాము. ఆ అభిప్రాయాన్ని అంగీకరించి Select Committee కి refer చేసేదానికి చాలా కష్టముగా ఒప్పుకొన్నారు. ఈనాముల రద్దును గురించి చేసిన చట్టాలు court లలో చాల విపరీతమైనటువంటి ఫలితాలకు దారి తీస్తుందనే సంగతి ప్రతి పక్ష సభ్యులందరికీ కూడా తెలుసును. ఇంతకుముందు ఉన్న అనుభవాన్ని పురస్కరించుకొని ఇప్పటికైనా ఈ బిల్లును నిర్దుష్టంగా చేయవలసిన

అగత్యం లేకపోలేదు. Communal purpose కు తీసుకొన్నటువంటి భూముల విషయాన్ని గురించి గాని రైతులకు అన్యాయంగా ఇస్తున్నటువంటి తీర్పులను గురించి గాని appeal చేసుకొనే దానికి వీలుగా వుండే పదజాలము ఈ బిల్లులో ఉండవలసిన అగత్యం ఉన్నది. కాని appeal చేయవలసినటువంటి అధికారం గవర్నమెంటుకు ఇచ్చి ఏ సందర్భంలో అప్పీలు చేయవలసినది, ఏ సందర్భంలోఅప్పీలు చేసుకోకుండా ఉండవలసినది section లో ఎక్కడా చెప్పలేదు. రాజగోపాలనాయుడు గారు చెప్పినట్లు Estate లన్నీ రైత్వారీగా declare చేసినటువంటి సందర్భంలో Estate కాదని declare చేయని వాటిపై అప్పీలు చేసుకొనే దానికి సంపూర్ణ అధికారాలు ఈ బిల్లుద్వారా ఇవ్వడం జరుగుతున్నది. అటువంటి అప్పీలు పెట్టు కొన్నప్పుడు ఆ Estate లో ఉన్నటువంటి రైతులందరికిని మరొకసారి కోర్టుల పాలుచేసినట్లు అవుతుంది. కాని ప్రభుత్వం అటువంటి చర్య జరుగకుండ చూడగలదనే చెప్ప వచ్చు. ప్రభుత్వము తరఫున వున్న వారిలో కొంతమంది అదే అభిప్రాయాన్ని చెప్పారు. కాని ఏ పరిస్థితులలో ఏవిధంగా వర్తించాలనే విషయాన్ని ప్రభుత్వానికి వదిలిపేసి, అప్పీలు చేయునటు వంటి అధికారాన్ని కట్టుదిట్టము చేయకపోయినట్లయితే కొన్ని అనర్థాలకు దారి తీయక మానదు. అందువల్లనే ఈ బిల్లును Select Committee కి పంపించవలసిన అగత్యం ఉన్నది. ఇంకో విషయం కూడా దీనిలో చెప్పవలసి వుంటుంది. 1948 లో pass అయినటువంటి చట్టముక్రింద ఏర్పడినటువంటి Tribunals, Judges, Settlement Officers ఇచ్చినటువంటి తీర్పులు అవన్నీ కూడా ఇంచుమించు పరిపూర్ణం కావస్తున్నాయి. అది చట్టంగా రూపొందించి 8 సంవత్సరాలు గడచిపోయినప్పటికీ ఆ తీర్మానాలను, తీర్పులను అనుసరించి ఇతరులు కూడా, అంటే అటు ఇనాందారులు గాని ఇటు రైతులు గాని కాకుండా, మూడవ తరగతికి చెందినటువంటివారు కొంతమంది హక్కులను సంక్రమింప చేసుకొన్నటువంటి సందర్భాలు కూడా లేక పోలేదు.

Retrospective effect ఇవ్వడంవలన ఈ నాడు వారియొక్క హక్కులన మనం భంగపరచిన వారము అవుతాము. కాబట్టి ఇటువంటి చట్టం 8, 9 సంవత్సరములు గడిచిపోయినప్పటికిని మళ్ళా తిరగదోడి, ఇదివరకు కోర్టులు ఇచ్చినటువంటి తీర్పులనే కొత్తగా ప్రశ్నించడానికి అవకాశమిచ్చే చట్టమనేదే చాలా అపూర్వంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. న్యాయవేత్తలు, న్యాయశాస్త్రం తెలిసినవారెవరూ కూడ సాధారణంగా ఇటువంటి చట్టాలను ఒప్పుకోరు. ఇట్టివి విపరీతమైన సమస్యలకు దారి తీస్తవి. అందువలననే దీనిని గురించి రాజ్యాంగరీత్యా, న్యాయశాస్త్రరీత్యా చెల్లుతుందా, చెల్లదా, లేకపోతే ఏ విధంగా దీనిని చెల్లించ వలసివుంటుంది అనే విషయాన్ని కూడా పరిశీలించవలసిన అగత్యం ఉన్నది. ఈ రెండు సందర్భాలనూ పురస్కరించుకొని దీనిని Select Committee కు పంపించి దీర్ఘంగా పరిశీలన చేయించ వలసిన అగత్యం ఉన్నదని నేను విన్నవిస్తున్నాను. రెండు మూడు రోజులలో దానిని పరిష్కారంచేసి ఒక చట్టంగా ప్యాసు చేయాలని కోరుతున్నారు. వారితో ఈ విషయమై నేను అంగీకరింపజాలనందుకు విచారిస్తున్నాను. దానికి దీర్ఘమైన పరిశీలన అవసరం ఉన్నది. దీనిపై ఇదివరకు వేసిన తీర్పులను చూడవలసి ఉంటుంది. దీనిని గురించిన భోగట్టా అనేది మనకు లేదు. ఎన్నికేసులలో appeal చేయదలచినది, ఆ కేసుల యొక్క పమర్థత ఏమి ? appeal

చేయడంవలన ఫలితం ఉందా, లేదా, కోర్టుకుపోతే చెల్లుతుందా, చెల్లదా అనేది ఆలోచించాలి ఏదో ఒకటి, రెండు కేసులు తలపెట్టుకొని ప్రభుత్వం ఇటువంటి బిల్లును తీసుకువచ్చి, ఆ 1, 2 కేసులు కూడా నిష్ప్రయోజనమై, కోర్టులలో చెల్లుబడికానటువంటివి అయితే మనం బిల్లును ప్యాసు చేసినప్పటికీకూడ నిరుపయోగమై పోతుంది. కాబట్టి దీనిని గురించి భోగట్టాను ప్రతి ఒక్కరూ పరిశీలించి, దీనికి ఎన్ని కేసులున్నాయి ; ఎన్నికేసులలో అన్యాయం జరిగినది, ఆలోచించి అట్టి అన్యాయాలను అరికట్టడానికి ఈ బిల్లును తీసుకురావలసిన అగత్యం ఉన్నది. ఈ 9 సంవత్సరముల చరిత్రను కూడా తిరగతోడడానికి అవకాశం ఉందని తోచినప్పుడు, అది సమంజసమని తోచినప్పుడు—అప్పుడే ఈ బిల్లును ప్యాసు చేయవలసి వుంటుందిగాని, ఈ బిల్లు వల్ల ఏలాంటి ఉపయోగంలేనప్పుడు ఇదివరకు ఇచ్చినటువంటి తీర్పులు అభేద్యమై ఉన్నపుడు, ప్రభుత్వం వారు కోర్టులో పెట్టినప్పటికినీ చెల్లుబడికానిదే అయినప్పుడు ఈ బిల్లును ప్యాసుచేసి కూడా లాభంలేదు. దీనినిగురించిన భోగట్టాఅంతా సభ్యులందరూ తెలుసుకోవలసిన అగత్యం ఉన్నది. కనుక, ఈ సందర్భములో దీనిని Select Committee కి పంపించవలసిన అగత్యం ఉన్నదని నేను విన్నవిస్తున్నాను.

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు :—అధ్యక్షా, శాసనసభలో ఏ బిల్లు అయినా చర్చకు వచ్చినప్పుడు ఏ విధమైన సంప్రదాయాల ననుసరించవలసి యున్నది అనే విషయాన్ని గురించి మాత్రం నేను రెండు మాటలు చెప్పదలచినాను. సామాన్యంగా ఏ దేశంలో చూచినా, మన rules ప్రకారం చూచినా కూడ ఏ బిల్లు అయినా చర్చకువస్తే విధిగా సెలక్టు కమిటీకి పోవలసిన అవసరం ఉన్నది. ఎటువంటి ప్రత్యేకమైన సందర్భాలలో సామాన్యంగా అందరూ ఒప్పుకోతగిన బిల్లుఅని స్పష్టంగా తేలితేతప్ప, ఏ మాత్రం కొంచెం వివాదగ్రస్తమైన విషయం వున్నా విధిగా సెలక్టు కమిటీకి పోవలసియుంటుంది. కారణమేమంటే ప్రభుత్వానికి అనుకూలంగావుంటే దానిని సెలక్టు కమిటీకి పంపవలసిన పనిలేదని వారు చెప్పవచ్చు. ప్రతిపక్షం వారికి అనుకూలంగావుంటే పంపవద్దని వీరు చెప్పవచ్చు. అందువల్ల అదీతప్పే ; ఇదీతప్పే. ఏ బిల్లు వచ్చినాకూడా ఇద్దరకూ సమానంగా బిల్లుకు సంబంధించిన విషయాలన్నీ చర్చించడానికి గాను Select Committee అనేది ఏర్పడి ఉన్నది. 300 మంది ఇక్కడ కూర్చొని చక్కగాగుణగణాలను చర్చించడం సాధ్యంకాదు, కనుక Select Committee అనేది ఒక చిన్న సంస్థగా ఏర్పడి ఆ బిల్లులోని గుణగణాలను, సాధక బాధకాలను చక్కగా చర్చించి, మంచి అభిప్రాయానికి వచ్చిన తరువాత, మరల సభకువచ్చి ప్యాసు కావడం మంచిదనే ఉద్దేశ్యంతోనే Select Committee పద్ధతి ఉన్నది. ఆ విధంగా Select Committee పద్ధతి లేకపోతే ఈ సభఅంతాకూడ ఒక కమిటీగ ఏర్పడి Speaker గారు సభవదలి Committee కి Chairman అని ఒకరు ఉండి ఈ సభఅంతా కమిటీ అయి విచారించడం అనేది ఒకపద్ధతిగా ఉన్నది. అప్పుడు నిర్బంధంలేదు. ఎన్నిసార్లైనా మాట్లాడవచ్చును. ఇంతసేపే మాట్లాడాలి అని నిర్బంధంలేదు. డెమోక్రసీలో ఈ విధమైనటువంటి రెండు పద్ధతులు ఉన్నాయి. కాబట్టి ఏ చట్టం వచ్చినప్పటికినీ Select Committee కి పంపవలసిన అవసరంలేదని అందరకూతోస్తేనే తప్ప లేకపోతే Select Committee కి పంపవలసినదని నా అభిప్రాయం.

మొన్న మైకా బిల్లు వచ్చినది. చాలా క్లాజులున్నాయి అందులో. Select Committee కి పంపించవలసినదని మా మిత్రులంతా కోరినప్పటికిన్నీ ప్రభుత్వంవారు ఒప్పుకోలేదు. అది తప్పే. ప్రభుత్వంవారు Select Committee కు పంపించవలసిన అవసరంలేదు, ఇప్పుడే ప్యాసు చేయాలని కోరడంతప్పే. ఏమాత్రమైనా వివాదగ్రస్థమైన విషయాలుండే దానిని విధిగా సెలక్టుకమిటీకి పంపి ఆ కమిటీ రిపోర్టు వచ్చినతరువాతనే చర్చించడం న్యాయమని మనవిచేస్తున్నాను. అయ్యపురెడ్డిగారు 2, 3 మంచి విషయాలు చెప్పారు. ఎవరైనా ఒక ప్రయివేటు వ్యక్తికి ప్రతికూలమైతే appeal కు రెండుసెలలగడువు, ప్రభుత్వానికైతే మాత్రం ఒకసంవత్సరం గడువు. దీనికిగల కారణమేమిటో నాకు తెలియడంలేదు. ఈ బిల్లులో రెండు విషయాలున్నాయి. రాజగోపాలనాయుడుగారు చెప్పినట్లు యినాం ఎస్టేటుకౌనా కాదా అనే విషయం ఒకటి, ప్రయివేటు భూములౌనాకాదాయనే రెండు విషయాలు ఏర్పాటు చేయబడి ఉన్నాయి. ఈ Act 1948 వ సంవత్సరంలో వచ్చినది. అనేకమైన తీర్పులు అయినవి. ఈనాం, estate అవి కాని, private lands అవికావని ఈ ప్రకారం తీర్మానాలు అయినవి. దీనిని గురించి తీర్మానం అయిపోయింది కదా యని దానిని అనుసరించి అనేకమైన హక్కు భుక్తములు ఏర్పడివుండిన సందర్భంలో దీనిని గురించి విచారణ లేకుండా ఒకే పెట్టిన act చేయవలసింది అంటే ఎంతమందికి బాధకలుగునో, ఎంత మందికి కష్టంకలుగునో అనేదానికి కూడా విచారణ చేయవలసియున్నది. ఈ సభ అనేది ఏదో ఒక ప్రత్యేకమైన సంఘానికి, కులానికి ఏర్పడినదికాదు. దేశంలో వుండే ప్రజలందరకూ సౌకర్యాలు ఉండవలసినదని కోరవలసిన మనం ఏదైనా ఒక చట్టం చేస్తే ప్రత్యక్షంగా కొంత మందికి కష్టంకలుగుతోందనే విషయం తెలుస్తోంది. చట్టంలోని విషయాలలో ఎవరికైనా ప్రతికూలంగా వుండే విషయాలను చర్చించేటప్పుడు ఎవరికి ప్రతికూలంగా ఏర్పడిందో వారికి ఒక అవకాశం ఇచ్చి దీనిని గురించి వారు చెప్పగల్గిన విషయాలన్నీ తీర్మానించాలనేటటువంటి ఏర్పాటు చాలాకాలంనుంచి మనదేశంలోనే కాక అన్నిదేశాలలోను కూడా న్యాయసమ్మతంగా ఉంటున్నది. కాబట్టి దీనిని Select Committee కి పంపి దీనిలో వుండే సాధక బాధకాలను వారు సమగ్రంగా విచారించిన తరువాత వారి రిపోర్టు వచ్చిన తరువాత మనం తీసికుంటే మంచిది. ఇటువంటి పద్ధతిని మనం విధిగా అవలంభించినట్లయితే ఏ బిల్లును గుర్తించైనా, ఎవరూ ఎటువంటి ఆందోళన పడవలసిన అవసరం ఉండదని, నా అభిప్రాయం. కాబట్టి దీనిని సెలక్టు కమిటీకి పంపవలసినదని నా మనవి.

*శ్రీ ఆర్. వి. వి. కృష్ణం రాజబహదూర్ (తుని) :—అధ్యక్షా ! ప్రస్తుతం సభముందు ప్రవేశ పెట్టినటువంటి బిల్లు Select Committee కు పెళ్ళడమా, మానడమా, అనే సందర్భంలో ప్రతిపక్షసభ్యులు చేసిన ఆక్షేపణల విషయంలో తమద్వారా కొన్నివిషయాలను మనవి చేస్తాను. అసలు ఈ బిల్లును ఎందుకు సవరణకు తీసుకవచ్చారు ? దానిని మారు చేయటానికి గల కారణం ఏమిటి ? అనే విషయాలను సాకల్యంగా చర్చించాలంటే దీనియొక్క మంచి చెడ్డలు, పూర్వాపరాలు బాగా తెలిసికొని తద్వారా దానిని విమర్శించడం అనే ఉద్దేశంతో ప్రభుత్వంవారు దానిని సెలక్టు కమిటీకి పంపించడానికి అవకాశం కల్గించేరని మనవి చేస్తున్నాను. 1947 సంవత్సరంలో జమీందారీ ఎబాలిషన్ ఏక్టు పెట్టినపుడు—కొన్ని సందర్భాలలో estate

ఔనా, కాదా అనే విషయంకాకుండా భూస్వాములు Landlords వారియొక్క స్వంత సేద్యంపై పట్టాలు ఇవ్వ వచ్చునా, ఇవ్వకూడదా అనే విషయాలన్నీ కూడా Settlement Officer ద్వారాను, Tribunal ద్వారాను విచారణ పొంది తద్రూపేణా వారి అనుమతి (decision) పై అమలు జరగాలనే ఉద్దేశంమీద ఏప్రభుత్వంఅయితే శాసనాలను పెట్టినదో ఆ ప్రభుత్వంద్వారానే Settlement Officer Tribunal ను ఏర్పాటుచేసినారు. తద్వారా ఈకార్యక్రమం జరిగి వుండాలి. అయితే ఈ రోజున ఈ విషయం ఈ సభముందుకు ఎందుకు వస్తుందనే విషయం సోదరసభ్యులు గుర్తించాలని మనవి చేస్తున్నాను. బిల్లు చేసేటప్పుడు ప్రభుత్వంవారికిఅప్పీలుకు ఒక సంవత్సరం వాయిదాఇచ్చారు. తక్కిన ప్రజలకు 2 మాసములు అప్పీలు వాయిదాచెబుతున్నారు. కాని ఇందులో ఇటీవల కొన్ని తీర్పులు జరిగినాయని ప్రభుత్వం వారు గుర్తించారు. ఇలాంటి communal భూములు సందర్భములోగాని, Public purposes కు పనికివచ్చే కొన్ని విషయాలలోగాని Tribunals ద్వారా కొన్ని decisions జరిగి సదరు భూములు భూస్వాములకు పట్టా ఇచ్చినారు.

Communal భూముల సందర్భములో గాని public purposes కి పనికి వచ్చే భూముల విషయములో గాని కొంత decency Tribunals ద్వారా జరిగింది. అది ఎవ్వరికి యే వ్యక్తికి గాని సంబంధములేని సందర్భములో Government వారికి సంబంధించిన విషయాలలో సరిఅయిన విచారణగాని భోగట్టాగాని అందజేయని సమయాలలో గవర్నమెంటుకు అపీలుచేయుటలో time bar అయిపోయినవి. తరువాత Government అవి తెలుసుకొని దానికి appeal పెట్టడము time bar ప్రకారముగా Tribunal చెప్పిన తీర్పు కారణముగానే కొంత గవర్నమెంటుకు, కొంత ప్రజలకు సంబంధించినవి, పబ్లిక్ purposes పనికివచ్చేవి communal lands సందర్భములో కొంత నష్టాన్ని పొందిన కారణముగా ప్రస్తుతం తిరిగి గవర్నమెంటు వాదన చేయుటకు ఆ హక్కులు పొంది, తద్వారా ప్రజలకు ఉపయోగముల కోసము, లేదా సాముదాయకముగా గవర్నమెంటుకు, public purposes కొరకు Communal lands సందర్భములోనే యీ అవకాశము పొందవచ్చుననే యీసవరణ తీసుకొని వచ్చారు. కాని ఏదో యిదివరకు 1948 సం. నాటినుంచి Tribunals, Settlement Officers కోర్టుద్వారా పరిష్కరించుకొని రైతులు land-lords ఎవరికివారు, వారి హక్కులను పొందుతూ వచ్చారు. ఈ రోజున యీ బిల్లును తిరుగదోడి 1948 నాటినుంచి వచ్చే తీర్పును పునర్విచారణ జరిపించాలా అనే విషయం బాగా యోచించవలసిన విషయము. ఎందుచేతనంటే Transfer of property Act ప్రకారము ఏనాడు అయితే Settlement Officer తీర్పు చెప్పినాడో లేదా Tribunal తీర్పుచెప్పిందోఆ తీర్పు చెప్పిన సందర్భములో ఆనాటికి ఆ వ్యక్తి full, ownership కలిగియున్న సందర్భములో Transfer of Property Act ప్రకారముగా దానిని క్రయవిక్రయములద్వారా మూడవ పార్టీకూడా కొనుక్కొని వుండవచ్చును. అది

అనేక చేతులు మారిపోయి వుండవచ్చును. మరల తిరిగి ఈ రోజున 1948వ సంవత్సరము తీర్పును రద్దుపరచి జరిగి పోయిన అవకాశాలను యీ బిల్లుద్వారా పొందాలనే విషయము మాత్రమే దేశవ్యాప్తముగా అల్లకల్లోలము రెచ్చగొట్టినదవుతుంది. ఎందుచేత నంటే ప్రజలకే కాదు. అటు ప్రతిపక్ష సభ్యులు కేవలము ఈ బిల్లు ఏదో భూస్వాముల మేలు కొరకు వచ్చిందనే ఉద్దేశ్యముతో, మరల రైతులను రెచ్చగొట్టి తిరిగి కోర్టులకు వెళ్ళిపోయి, ఇది ఒక అవకాశాన్ని తీసుకొని రాజకీయ ఆందోళనము కలుగచేద్దామనే ఉద్దేశ్యముతో వారు ఉత్సాహ పూరితముగా మాట్లాడుతున్నారు. కాని ఈ బిల్లుయొక్క పూర్వ వృత్తాంతము ఏమిటి తద్వారా ప్రజలకు లాభము ఏమిటి, ఎందుకు గవర్నమెంటువారు amendment తీసుకునివచ్చారు, దీనియొక్కవిశేషాలను, విషయాలను సాకల్యంగా చర్చిస్తేనే తప్ప, fundamental principles ను చూచుకోకుండా ఈ అవకాశాన్ని పుచ్చుకొని విప్లవాన్ని రెచ్చకొట్టడము, తద్రూపేణా యీ ప్రజలలో పలుకుబడి పొందే విషయాన్ని చూస్తున్నారు. యదార్థముగా యీ బిల్లుయొక్క పూర్వరూపము ఏమిటి, ఎందుకు amendment తీసుకొని వచ్చారు అనే విషయములో పూర్తిగా చర్చించాలని, చర్చించే అవకాశం కలుగజేయాలని తిరిగి యీ House లో Select Committee కి వెళ్ళివచ్చిన తరువాత క్లాజువారీ వచ్చినపుడు దీనియొక్క పూర్వాపరాలు తిరిగి తమ ద్వారా మనవి చేసేందుకు ప్రస్తుతం నేను విరమిస్తున్నాను. నా ఉపన్యాసమును విరమిస్తున్నాను.

*శ్రీ ఎస్. వెంకటయ్య :—అధ్యక్షా, యీ సమస్యలో 1936వ సంవత్సరమునుంచి అది ఏమి దురదృష్టమో కాని ఏ శాసనానికి లేని దావాలు litigation లు ఎంతో ఈ శాసన సందర్భంలో తటస్థించిందని ఎందరెందరు రైతుల ఇండ్లు గుల్లయినాయి. అలాగే యినాందార్లు చితికి పోయినారు. ఎలాగో ఈ వ్యవహారాలు అంతేప్పై ప్రశాంతంగా ఎవరిహక్కులు వారు నిర్ణయించుకొని సుఖముగా జీవితముగడిపేఅవకాశాలను అన్వేషించుకొంటూ వుండడానికి అవకాశం దొరుకుతుందా అనుకుంటే యింకా అధిక వ్యవహారాలకు అవకాశం కల్పించి యింకా కోర్టుల చుట్టూ తిరిగే రూపములలోనే మన బిల్లులు తయారు కావడము దురదృష్టకరము అయితే మంత్రిగారు సూచించిన అంశాలనుబట్టి వారు కొన్ని సదభిప్రాయములోనే ఈ సూచనలు తీసుకొని వచ్చారు అని అనుకొనడానికి అవకాశము వుంది. పబ్లిక్ ఆస్తులు ఎవరికైనా సంక్రమించి ప్రభుత్వ సంస్థలు, గ్రామాలు ఏవీఅయినా దెబ్బతినే పరిస్థితి ఏర్పడితే అది ఎవరుపట్టించు కోరు. కాబట్టి ప్రభుత్వము ఏదో పట్టించుకోడానికి దానివల్ల అవకాశం వుంటుంది. అన్న ధోరణి లోనే తీసుకు వచ్చామని అంటున్నారు. మరి అంతవరకు పరిమితము చేసి ఆ section లో స్పష్టముగా నిర్వచించి ఎందుకు తీసుకొని రాకూడదో ఇది విశాలముగా అన్ని విధాలా వ్యవహారాలకు అన్ని విషయాల్లోనూ దావాలు పడేయటానికి అవకాశాలను కల్పించే లాగు ఎందుకు యీ బిల్లు తయారు చేశారో అర్థము కాకుండా వుంది. ఇలాంటి బిల్లు మద్రాసు శాసనసభలోనూ వచ్చింది. తరువాత వచ్చింది. అనేక సారులు చర్చించబడ్డది. కాని యిదీ చాలా ప్రమాదకరము అయిన ఫలితాలను ఇస్తుందనే ఇంతవరకు యీ బిల్లులు విరమింపబడ్డాయి. మరల ఇపుడు తీసుకొని వచ్చారు! ఇదీ ప్రమాదకరమ్మైన ఫలితాలకు కారణం కాదని అనడానికి ఆ section అవకాశం యివ్వడం లేదు. అందువల్ల సక్రమంగా సంస్కరింప బడి యిది మరల మరల కోర్టులకు వెళ్ళి బాధపడకుండా సరియైన విధముగా సంస్కరించడానికి

వీలుగా Select Committee కి తప్పక పంపిస్తారని ఆశిస్తూ ప్రభుత్వము వారు తప్పక బిల్లు సూచించవలసినదిగా కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ముందు యీ బిల్లును ప్రవేశ పెట్టేటప్పుడు Revenue మంత్రిగారు యీ బిల్లును చర్చించి consideration లోనికి తీసుకొని తరువాత అదిపూర్తి అవుతుందనగానే చట్టము క్రిందకావాలని కూడా ప్రతిపాదిస్తారని నోటీసులో వ్రాయడం జరిగింది. కాని ఇది సభలో ప్రవేశ పెట్టుతూ దానిని Select Committee కి పంపించాలనే ప్రతిపాదన ప్రభుత్వమే తీసుకొని వస్తుంది. చాలామంది దానిలో చాలా క్లిష్టమైన పరిస్థితులువున్నాయని అంటూన్నారు. అందుచేత Select Committee లో అయితే జాగ్రత్తగా ఆలోచించి చేయవచ్చును. అంటున్నారు. Law Department, మంత్రివర్గము ఆలోచించి చేసిన తరువాత, ఇవన్నీ ఆలోచించకుండానే తెచ్చిందా, తెచ్చినపుడు దానిలోని కష్టసుఖాలు, లాభనష్టాలు ఆలోచించకుండానే చేశారా, ఇటువంటిది తీసుకొని రావడము విప్లవంతెచ్చేదాని కొరకే తీసుకొనెనని కృష్ణరాజ్ బహదూర్ చెప్పారు. వారికి ప్రతిపక్షమువారు అంగీకరించేది ఏది తెచ్చినా వారికి విప్లవంగానే కనపడుతుంది. వారి హక్కులకు ఏకాస్త భంగముకాని, నష్టముగాని కలిగేటట్లుగావున్నా అది విప్లవం క్రిందనే కనపడుతుంది. కొంప మునుగుతుంది. విప్లవం వస్తుందని విప్లవం బూచిని చూపించి మంత్రి వర్గములో విప్లవం తీసుకొని రావడానికి ప్రయత్నిస్తోందని మాత్రము భయపడ నవసరంలేదు. ఆ మంత్రివర్గం బిల్లుతో విప్లవం తెస్తుందని భయపడేటటువంటి కొంతమంది శాసన సభ్యులు ఆ పార్టీలో ఉండడమే ఇందుకు కారణము. ఈ రకముగా కాస్తో, కూస్తో ప్రజలకు ఉపయోగ పడుతుందని మేము ఆశించినటువంటి శాసనములు ఆచరణలోకి వచ్చేటప్పటికి ఎంతవరకు ఉప యోగ పడుతున్నవి అనే విషయములో మాకు అనుమానాలు ఉన్నప్పటికి వాటిని బలపరుస్తున్నాము. అటువంటి బిల్లులను కూడా పదే పదే వాయిదా వేస్తూరావడము జరుగుతోంది. ఇపుడు అనేక మంది శాసన సభ్యులు దీనిని ఇదివరకే అనేక సారులు జాగుచేస్తూ రావడము జరుగుతోందని చెప్పారు. అటువంటి పరిస్థితులు మళ్ళీవచ్చి దీనిని Select Committee కి పంపించాలంటే నివేదిక యీయడానికి ఒక కాలనిర్ణయము చేయాలి. మామూలుగా Select Committee లో పెట్టేటప్పుడు ఏ ఏప్రిల్ 20 వ తారీఖుననో లేదా ఒక కాలనిర్ణయముచేసి ఆలోపుగానో ఇవ్వాలని చెప్పాలి. అదిలేకుండా ఇది Select Committee కి పంపించండి అంటే Select Committee 5 ఏళ్ళు కాలపు సాగుతుందని ఉద్దేశ్యమా? Select Committee లో వుండి రిపోర్టు, అదిరావాలి అని ఈ రకముగా కాలము గడపవలెనా? అందుచేత ఈ చిన్నచిన్న బిల్లులు వచ్చినపుడు ఈ సత్సంప్రదాయము అవలంబించ బోతున్నారా? ఏబిల్లు అయినాసరే Select Committee కి పంపించి క్లుప్తంగా చర్చించి తీసుకొని వస్తామనే సంప్రదాయము పెట్టదలచు కొన్నట్లయితే అలాచేయండి. నిన్ననే ఆ సంప్రదాయము త్రోసి పారవేశారు. ఇంకా అనేక బిల్లులు వున్నాయి. ఈ బిల్లులన్నిటికిని యీ రకముగా కాకుండ రైతులకి లేదా పెద్ద పెద్ద భూస్వాములకు ఈనాందారులకు, జమీందారులకు సంబంధించిన విషయాలు వచ్చినపుడుమాత్రము దానిని Select Committee కి పంపించాలని అనడము ఈ రకముగా ఆలస్యముచేసే ధోరణి అవలంభిస్తున్నారని బోధపడుతుంది.

అనిత్తోలుస్తున్నది. అందుచేత ప్రతి పక్షము తరపున యీ ధోరణికి మేము వ్యతిరేకించక తప్పదు. దీనిని మైకా బిల్లుమాదిరిగానే వెంటనే consideration లోకి తీసుకొని సోమవారము వరకుగాని, మంగళవారము వరకుగాని వాయిదావేసి యీలోపున సవరణలు ఇవ్వదలచు కొను వారికి సవరణలు ఇవ్వమనిచెప్పి వాటిని శాసన సభలోనే ఒక్కొక్కటిగా తీసుకొని చర్చించడం మంచిది. దానినికూడా మంగళవారమునకు వాయిదా వెయ్యక Select Committee కి పంపించ వలసిన అవసరము ఏముంది. అదే రకముగా ప్రభుత్వం గాని, వారి పార్టీగాని, ప్రతిపక్షముగాని ఇంకా ఏమైనసవరణలు ఇవ్వదలచుకొన్నట్లయితే రేపు సోమవారంలోపున సవరణలు యిచ్చేటట్లు మంగళవారం చర్చ సాగించేటట్లు చెయ్యవచ్చునుగదా ? దానిని Select Committee కి పంపించి కాలనిర్ణయము లేకుండా ఏదో వాయిదా వెయ్యాలనే ఉద్దేశ్యము, వెనుక వున్నవాళ్లు అనుమానించే పరిస్థితిని శాసన సభలో ఎందుకుకలుగ చేయాల్సి వస్తోందో అర్థంకావడంలేదు. ఈ కారణాల చేత నేను ఇప్పటికి కూడా దానిని Select Committee కి పంపించకుండా, దానిని గురించి ఇంకా ఆలోచించి, యితరమైన సవరణలు ప్రభుత్వము తరపున గాని, యితరులు గాని, తీసుకొని రావడానికి వారికి అవకాశం ఇవ్వదలచు కొన్నట్లైతే బాగుంటుందని తెలియ జేస్తున్నాను. సోమవారంవరకు దీనికి కూడా వాయిదాకలుగ చేసి ఆ అవకాశం కలుగచేసి ఆ వెనువెంటనే మంగళవారం నాడు దానిని తీసుకొని కొనసాగించే రీతిగా మనం అందరం అంగీకరిస్తే బాగుంటుంది. కాని దీనిని Select Committee కి, పంపించాలనే ప్రతిపాదన ప్రభుత్వము విరమించుకొని నేను చేసిన సూచనను అంగీకరిస్తే బాగుంటుందని, లేకపోతే అనవసరమైన అనుమానాలకు దారి తీస్తుందని నేను చెప్పవలసివుంటున్నది.

శ్రీ కె. వి. రంగారెడ్డి :—అధ్యక్షా! గౌరవనీయ సభ్యులందరి ఉపన్యాసాలు విన్న తరువాత వారు చెప్పిన విషయాలు మూడు భాగాలుగా ఉన్నాయని నేనుమనవి చేస్తున్నాను. మొదటి భాగము ప్రస్తుత సమస్యకు ఏ మాత్రం సంబంధించని భాగమై యున్నది. రెండవ భాగము ఒకటవ నెంబరు బిల్లుకు సంబంధించిన విషయమై యున్నది. మూడవ భాగము ప్రస్తుతపు బిల్లుకు సంబంధించినదై యున్నది. ప్రస్తుతపు సమస్యకు సంబంధించని భాగాలను గురించి నేను ప్రత్యుత్తరములు ఇవ్వనవసరంలేదని చెబితే చాలుననుకుంటాను. ఒకటవ నెంబరు బిల్లుకు సంబంధించిన విషయాలుగురించి ఆ బిల్లు చర్చకువచ్చినపుడు జవాబులు ఇస్తాను అని చెబితే చాలుననుకుంటాను. మూడవ భాగమునకు, అంటే ప్రస్తుతపు బిల్లుకు సంబంధించిన విషయాలను గురించి మాత్రం నేను జవాబులు చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపవలెనా లేదా అనే విషయమొక్కటే ఇప్పుడు చర్చించవలసియున్నది. ఆ ఒక్క విషయమే తీర్మానించవలసి యున్నది. ఈ బిల్లు అవసరమా లేదా అనే విషయం ఇప్పుడు చర్చించవలసిన అవసరంకాని తీర్మానించవలసిన అవసరంకాని లేదు. సెలక్టు కమిటీకి పంపవలెనా లేదా అనే సందర్భంలో ఒకే విషయం ఉన్నది. సెలక్టు కమిటీకి పంపకూడదని చెప్పేవారు ఎందులకు పంపకూడదనే విషయమై ఒకటే కారణం చెబుతున్నారు. సెలక్టు కమిటీకి పంపడంవల్ల ఈ బిల్లు తొందరగా చట్టం కాకుండా ఆలస్యం చేస్తారనే అనుమానంతోనే పంపకూడదనే విషయము ఆధారపడినట్లు కనిపిస్తున్నది. ఈ బిల్లును ప్రభుత్వంవారు స్వయంగా తామే ఉద్దేశపూర్వకంగానే ప్రవేశ

పెట్టినారు. ప్రతి పక్షమునందలి గౌరవసభ్యులు కూడా ఈ బిల్లును అంగీకరింపవలెననే ఉద్దేశం కలవారై యున్నారు. కాంగ్రెసుసభ్యులు ఏ అభిప్రాయములను కలిగి ఉన్నప్పటికి ప్రభుత్వపు బిల్లు కనుక కాంగ్రెసుపార్టీ సభ్యులందరు కూడా దీనిని అంగీకరింపవలసి ఉంటుంది. ఇటువంటి పరిస్థితులలో ఈ బిల్లు తప్పకుండా అంగీకరింపబడుతుందని చెప్పడంలో ఏమీ సందేహం ఉండదు. ప్రభుత్వం ప్రతి పక్షంవారికి సమాధానం చెప్పవలసి ఉంటుంది. కాంగ్రెసుపార్టీ సభ్యులకు కూడా సమాధానం చెప్పవలసి ఉంటుంది అందరి అంగీకారం పొందవలసిన అవసరం ఉంటుంది కనుక అందరి కోరికలను గమనించి దేనికి ఎంత విలువ ఇవ్వవలెనో ఆలోచించి ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపవలెనా లేదా అనే విషయమై ఒక నిర్ణయం తీసుకున్నది ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపితేనే మంచిదనే అభిప్రాయానికి వచ్చి బిల్లును సెలక్టుకమిటీకి పంపవలసినదిగా కోరబడ్డది. ఇప్పుడు ప్రభుత్వంమీద ఏదో బ్రహ్మాండమైన ఆపదపడినది ; అందుకొరకు ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆపదను తప్పించుకున్నది ; ఆపద తప్పిపోయింది కాబట్టి బిల్లును తొందరగా అంగీకరించడం ఎందుకు అనే పద్ధతిలో ఉంటారని ప్రతిపక్ష సభ్యులు చెప్పేదానిలో ఏమైనా వాస్తవముంటే నేను దానిని తప్పక అంగీకరిస్తాను అవసరమనుకుని ఈ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టినది. తప్పకుండా సాధ్యమైనంత త్వరలో చట్టం చేయవలెననియే ప్రభుత్వ ఉద్దేశమై యున్నది. ఈ ఉద్దేశాన్ని అనుమానించవలసిన కారణం ఒక్కటి కూడా గౌరవనీయులైన ప్రతిపక్ష సభ్యులకు లేదని నేను నమ్మెదను. ఇటువంటి పరిసితులలో దీనిని తొందరగా చట్టం కానివ్వరేమో, సమయం తీసికోడానికి మాత్రమే సెలక్టు కమిటీకి పంపుతున్నారేమో అనే అనుమానం అవసరంలేదు. వారి అనుమానం తొలగించడానికి నేను చెప్పేది ఏమిటంటే సాధ్యమైనంత త్వరలో సెలక్టు కమిటీ రిపోర్టు తెప్పించే ఏర్పాట్లుచేసి సాధ్యమైనంత తొందరలోనే చట్టం చేయించడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. ఎటువంటి అనుమానాలకు అవసరము లేదు. కాంగ్రెసుపార్టీ సభ్యులలోనే కొంతమందికి ఆక్షేపణలుండవచ్చును, వారు చెప్పే ఆక్షేపణలు కొన్ని అంగీకరింపవలసినవిగా కూడా ఉన్నవి. ఈ చట్టం 1948 లో వచ్చినది. అంటే దాదాపు 9 సంవత్సరాలైనది. ఈ 9 సంవత్సరాలలోను అనేక ప్రకారములైన మార్పులు జరిగినవి. హక్కులు ఏ విధముగా ఉండాలనే విషయమై అనేకమందికి సందేహాలున్నవి. అటువంటి సందేహాలకు అవకాశంకూడా ఉన్నది. వీటిని గూర్చి ఆలోచించడానికి ఏమీ అభ్యంతరం ఉండకూడదు. నాకు సంబంధించినంతవరకు, బిల్లులో ఏ మార్పులు తెచ్చే అవకాశం లేకుండా సందేహాలు నివృత్తి అయిపోతాయని భావిస్తున్నాను. అయితే ఇపుడే తొందరలో కాదు. సెలక్టు కమిటీలో సమాధానం చెప్పి తృప్తిపరచి ఉన్నది ఉన్నట్లుగానే అంగీకరింప చేయవచ్చునని నా నమ్మకం. నేను మిత్రులకు మనవి చేసేది ఏమిటంటే ప్రభుత్వ ఉద్దేశాలను గురించి అనుమానించవలసిన పనిలేదు. సాధ్యమైనంత త్వరలో రిపోర్టు తెప్పించి చట్టంచేయించే ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. సెలక్టు కమిటీకి బిల్లును పంపడానికి సభ్యులందరు ఏకగ్రీవంగా అంగీకరింపవలసినదని కోరుతున్నాను.

శ్రీ రావి నారాయణరెడ్డి : (భువనగిరి)—మంత్రిగారు "సాధ్యమైనంత త్వరలో" అంటూ చెప్పారు. సెలక్టు కమిటీ రిపోర్టు రావడానికి ఒక కాలపరిమితి నిర్ణయించడానికి ఒప్పుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ప్రభుత్వం ప్రతిపాదనకు నేను సవరణను ఇచ్చినాను. మంత్రిగారు "సాధ్యమైనంత త్వరగా" అంటూ చెప్పారు. దానికిబదులు నెలాఖరుకో సోమవారానికో, మంగళవారానికో నిర్ణయం చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వంవారు ఆలోచించుకుంటున్నారు. కనుక ఆలోచించుకొని clarify చేయడానికి వారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—సభవారి ఎదుట ఈ బిల్లును 15 మంది సభ్యులతో కూడిన సెలక్టు కమిటీకి పంపవలెననే తీర్మానం వున్నది

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఈ తీర్మానాన్ని ఓటుకు పెట్టేముందు నా సవరణను ఓటుకు పెట్టాలి.

మిస్టర్ స్పీకర్ :—రూల్సు చూడండి, మీరు ఇచ్చినది amendment కాదు, instruction మాత్రమే.

Rule 105 (2) :

"Provided that, if an amendment or a motion for appointment of a Select Committee has been moved under this sub-rule any member may move that the Assembly give instructions to the Select Committee to which the Bill has been referred to make some particular or additional provision in the Bill......"

అందుచేత మీరు ఇచ్చినది instruction క్రిందికే వస్తుంది కాని amendment కాదని నేను రూలింగు ఇస్తున్నాను. కనుకదానిని గురించి తర్జనభర్జనలు వద్దని వెంకటేశ్వర్లుగారికి చెబుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—మీరు ఇచ్చిన రూలింగును ఆమోదిస్తూనే ఒక విషయం మనవి చేస్తున్నాను. చదివిన రూలులోనే "amendment to be moved అని ఉన్నది. మంత్రిగారు move చేస్తారు. It is not yet voted. That is the point.

మిస్టర్ స్పీకర్.:—రూలింగు ఆమోదించిన తరువాత ఇంకేమీ లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—నేను instruction ఇచ్చే amendment move చేస్తే మనం అనుసరించే procedure సవ్యంగా వుంటుందని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. దయయుంచి రూలును మరొకసారి చదవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—అసలు సిద్ధాంతం ఆమోదమైతే తరువాత అది కూడా vote కు పెడదాం.

శ్రీ జి. యల్లమందారెడ్డి :—On a point of information, Sir. తమరు శలవిచ్చినట్లు దానిని voting కు పెట్టిన తరువాత "ఫలానా తేదీలోపల" అనే దానిని voting కు పెడతారా?

మిస్టర్ స్పీకర్ :—తప్పకుండా voting పెడతాం. ఫలానాతేదీ లోపల నివేదిక పంపుకొని instruction యివ్వడానికి మీకు హక్కు వున్నది. 15 మంది సభ్యులు కలిగినటువంటి సెలెక్టు కమిటీకి దీనిని పంపించాలనే తీర్మానం వున్నది. దానిని సభవారికి ఎదుట పెడుతున్నాను.

The question is :

"That the Bill be referred to a Select Committee consisting of 15 Members."

(Counting was continuing)

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—అధ్యక్షా! పేర్లు నమోదు అవడం మంచిది. వాయిదా వేయడానికి ఎవరు అనుకూలురో పేర్లు నమోదు చేయడం మంచిది.

మిస్టర్ స్పీకర్ :—పేర్లు నమోదు చేయడం అవసరమైతే తరువాత అలానే చేదాము.

The House then divided

Ayes	Noes
96	33

The motion was adopted

ఇక పేర్లన్నీ వ్రాయడం అనవసరం. సెలెక్టుకమిటీ పేర్లు చదువుతాను.

శ్రీ పి. సుందరయ్య :—మీరు యిందాక యిచ్చిన ruling ప్రకారము ముందు ఆ నివేదిక ఏ సమయానికి వస్తుంది, అనేది తేలిన తరువాత పేర్లు చదువ వచ్చును.

మిస్టర్ స్పీకర్ :—అలాగే చేద్దాం. శ్రీ వెంకటేశ్వర్లుగారి instruction సభ ఎదుట ఉన్నది. సెలెక్టు కమిటీ యొక్క రిపోర్టు 15వ తారీఖు సాయంత్రం 5 గంటల లోపల యీ సభవారికి నివేదించవలెననే టటువంటి ఒక ప్రతిపాదన వారు చేశారు. దాని నంగీకరిస్తారా? వ్యతిరేకిస్తారా?

Sri K. Venkat Rao :—Government is not going to accept that Sir.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—ఏ date అయితే ఆమోదిస్తారో కనుక్కోండి.

శ్రీ కె. వెంకటరావు.—మాకు అవసరం వచ్చినప్పుడు మేం move చేస్తాం గాని దీనికి సలహా అక్కరలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—సలహా కాదు instruction.

శ్రీ కె. వెంకటరావు.—వెంకటేశ్వర్లుగారు యిచ్చినటువంటి instruction కు ప్రభుత్వం తరపు సభ్యులు అనుకూలురుకాదు.

శ్రీ పి. సుందరయ్య.— Instruction కాదు. ప్రతిపాదన. ఈ ప్రతిపాదన మీకు యిష్టం లేకపోతే చెప్పవచ్చును గాని మా సలహాను మీరు పాటిస్తారని గాని మేము యిచ్చిన instruction పాటిస్తారనిగాని అనుకోవడంలేదు. అంతబలం యీ రోజున మాకులేదు. శాసనసభలో మాకు ఉన్న హక్కు ప్రకారం మేము ప్రతిపాదిస్తున్నాము.

శ్రీ కె. వెంకటరావు.—స్పీకరుగారు ఉపయోగించిన మాట instruction అని సుందరయ్యగారు, వెంకటేశ్వర్లుగారు దిద్దినంత మాత్రాన అది యింకొకటి కాదు. ఆ instruction కు ప్రభుత్వంవారు వ్యతిరేకులు అని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య.—శాసనసభ నిబంధనల ప్రకారం అది ప్రతిపాదన.

శ్రీ కె. వెంకటరావు.—స్పీకరుగారితో settle చేసుకోండి.

మిస్టర్ స్పీకర్.—వెంకటేశ్వర్లుగారు ఒక instruction ప్రతిపాదించారు. దానిని ప్రతిపాదన అన్నా తప్పులేదు. I will put it to vote.

The question is :

"That the Select Committee should present its report before 15th April, 1957".

The motion was negatived.

మిస్టర్ స్పీకర్.—తరువాత సెలెక్టు కమిటీలోని 15 మంది పేర్లు యివి :

1. శ్రీ కె. వి. రంగారెడ్డి.
2. శ్రీ కళా వెంకటరావు.
3. శ్రీ ఇ. అయ్యపురెడ్డి.
4. శ్రీ టి రాఘవులు.
5. శ్రీ కె. వి. రమణయ్య నాయుడు.
6. శ్రీ కృష్ణం రాజబహాదూరు.
7. శ్రీ యం. యస్. రాజలింగం.
8. శ్రీ పి. రాజగోపాల నాయుడు.
9. శ్రీ యం. నరసింగరావు.
10. శ్రీ గౌతు లచ్చన్న.
11. శ్రీ ఎరుకు నాయుడు.
12. శ్రీ సి. సూర్యనారాయణరాజు.
13. శ్రీ బి. శంకరయ్య.
14. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.
15. శ్రీ పి. బాసిరెడ్డి.

ఈ 15 మందిని ఉపపాదించారు. Chairman గా శ్రీ రంగారెడ్డిగారిని nominate చేస్తున్నాను.

Message from the Governor re : consideration of the General Sales Tax Bill, 1957.

Mr. Speaker : I have to announce to the House that the following message, dated the 11th April, 1957 has been received from the Governor of Andhra Pradesh :

"In pursuance of clause (1) of Article 207 of the Constitution of India, I, Chandulal Madhavlal Trivedi, Governor of Andhra Pradesh hereby give my recommendation to the introduction in the Andhra Pradesh Legislative Assembly of the Andhra Pradesh General Sales Tax Bill, 1957 and in pursuance of clause (3) of the said Article I also recommend to that Assembly the consideration of the said Bill."

The Andhra Pradesh General Sales Tax Bill, 1957.

**Sri K. Venkata Rao* : Sir, I beg to introduce the Andhra Pradesh General Sales Tax Bill, 1957 and move that the Bill be referred to a Select Committee.

అయ్యా, సభ్యుల పేర్లు చివర కిస్తాను. ఇప్పుడు ఆంధ్రా side నుండి వచ్చినవి మూడు శాసనములు, హైదరాబాదు నుండి ఒక శాసనము వున్నది. Madras General Sales tax Act, 1939, (2) Andhra General Purchases Tax Act, 1956. (3) Madras Tobacco Act, 1953. (4) Hyderabad General Sales Tax Act, 1957. వీటన్నింటికి కొన్ని ప్రధానమైన తేడాలు వున్నవి. పన్ను ప్రకారం, ఎంతమొత్తము వేయాలనే తేడా ఉన్నది. కొన్ని పదార్థాల మీద single point tax కొన్నింటిమీద multi-point tax వేయటము జరుగుతోంది. Minimum turnover ఎంత ఉండాలి, దేని మీద పన్ను కట్టాలి. ఎంత వదలిపెట్టాలి అనే విషయములలో తేడాలు వున్నవి. దానిని గురించి ఈ ప్రభుత్వ మేర్పడగానే అత్యావసరముగా ఒక చర్య తీసుకోబడింది. Single Point Sales Tax వేసిన పదార్థముల మీద అక్కడ Single point tax, ఇక్కడ Single point tax వున్న పదార్థాల మీద ఒక పన్ను చెల్లిస్తే చాలు, రెండు చోట్ల పన్ను చెల్లించ నవసరంలేదు, అనే సత్వర చర్య తీసికోబడింది. యింకా మిగిలిన అన్ని విషయములను సూచిసూ సమగ్రమైన శాసనములు తీసుకురావటము ఇప్పుడు సాధ్యపడి, ఈ బిల్లు సభవారి ఎదుట పెట్టడానికి అవసరము ఏర్పడింది. నేను పై చెప్పిన నాల్గు శాసనముల సమన్వయమే ఈ బిల్లు. ఇంత మొత్తము మీద పన్ను విధించకూడదు, ఈ రకముగా పన్ను విధించాలి, ఈ రకముగా దాని మీద అప్పీలువుంది, ఈ రకముగా దీనిపై చర్యతీసికోబడుతుంది, ఇవన్ని ఇదివరకున్నట్లుగానే వున్నవి. ఏవిూ మార్పు చేయలేదు. అవే మళ్ళీ ఇప్పుడు తీసుకురావలసిన అవసరమువున్నది. యింకా చర్చకు అనుకూలముగా వుండటానికి ఈ బిల్లులో తీసుకువచ్చిన కొన్ని మార్పులు

సభవారికి ఎదుట సూచిస్తున్నాను. Andhra Act లో turnover 10 వేల రూ. వున్నట్లయితే వారికి పన్నులేదు. ఇక్కడ తెలంగాణా శాసనములో 7,500 రూ. వుంటే పన్నులేదు. అందువల్ల ఈ బిల్లులో 7,500 రు. మినిమమ్ టరన్ ఓవర్ గా నిర్ణయించటము జరిగింది. 12వ క్లాజు క్రింద, ఈ వర్తకముచేసేవారు తమ పేర్లు రిజిష్టరుచేసుకోవాలి. ఇదివరకు ఆంధ్రరాష్ట్రములో రూ 7500, 10 వేల వుండేది. ఇక్కడ రూ. 7,500, రూ. 5,000 వుండేది. ఇప్పుడు minimum turn over ను రు. 7,500 తీసుకువచ్చాము కనుక రిజిస్ట్రేషన్‌ను రు. 5,000లకు తీసుకురావటము జరిగింది. షెడ్యూలు 2, 3 లలో 5వ సెక్షన్ క్లాజు (iii) ప్రకారము single point ఇప్పుడున్న రెండు చట్టములను సమన్వయంచేయడం జరిగింది. Luxury goods అంటే సౌందర్యం కోసం, అత్యవసర పదార్థాలు గాక అందమునకు సంబంధించిన పదార్థాల మీద, additional single point tax వేయాలనే నిర్ణయమున్నది. ఆ list ఒకటవ షెడ్యూలులో వున్నది. 4వ షెడ్యూలులో declared goods కొత్తగా వచ్చినవి. Government of India వారు కొన్ని పదార్థాలను declared goods అనే పేరుతో క్రొత్తగా చేసిన శాసనములో పెట్టారు. ఆ list షెడ్యూలు 4 లో వుంది. దానిమీద యింతకుమించి పన్ను వేయకూడదనే నిర్ణయమున్నది ఇప్పుడు Government legislation కోసం Constitution amend అయినది కనుక ఆ ప్రకారము ఆ list షెడ్యూలు I లో ఇచ్చాము. అయిదో షెడ్యూలు ప్రకారము దానిలో ఏఏ పదార్థాల మీద పన్ను అవసరము లేదో ఆ list లో వుంది. ఇప్పటివరకు exempt చేయబడిన పదార్థాలు గూడా ఆ list లో చేర్చబడ్డాయి. క్లాజులు 8, 9 క్రింద అవసరమువచ్చినపుడు గవర్నమెంటువారికి కొన్ని పదార్థాలు ఆ list లో చేర్చ టానికి అవకాశమువుంది. క్లాజు 29లో 'చెక్ పోష్టు అండ్ బారియర్స్' అని గవర్నమెంటు వారు అధికారము తీసికొన్నారు. ఇప్పుడు ముఖ్యముగా లారీల మీద కొన్ని పదార్థములు ఏ రకమైన పన్ను చెల్లించకుండా మన రాష్ట్రమునుండి బైటకు తీసుకువెళ్లటము, మనరాష్ట్రము లోనే ఒక ప్రదేశమునుండి మరియొక ప్రదేశానికి తీసుకువెళ్ళుట జరుగుతోంది. దానిపై శ్రద్ధతీసుకొంటే ప్రభుత్వానికి tax ఎక్కువగావస్తుంది. కనుక, ఎక్కడైనా, ఏ లారీనైనా ఆపి, వారు పన్ను చెల్లించి పదార్థాలు తీసుకువెడుతున్నారో, లేదో విచారణచేసే అధికారము గవర్నమెంటువారు తీసికొన్నారు. ముఖ్యముగా సరిహద్దు ప్రాంతములలో, వుదాహరణకు హిందుపురం నుండి 6 మైళ్ల దూరములో వున్న మైసూరు రాష్ట్రమునకు పన్ను చెల్లించకుండా, లారీలు అవతలకు వెళ్ళిపోవటానికి అవకాశమువున్నది. దానికిమన officers అడ్డువెళ్ళి నట్లయింతే వాళ్లను ప్రక్కకు తోసివేసో, చెట్లకు కట్టివేసో లేక ఐదుగురు గట్టిగా పట్టుకొని లారీని పంపించటమో జరుగుతోంది కనుక వాటిని ఆపుచేసే అధికారము ప్రభుత్వము తీసుకున్నట్లయితే, మనకు అక్రమముగా రావలసిన పన్ను రావటం జరుగుతుంది. కనుక అది గూడా 29వ సెక్షనులో పెట్టటము జరిగింది. యింకో విషయ మున్నది. క్రొత్తగా ఏడాది నుంచి sales tax inspectors ను కొందరిని వేశాము. మిల్లులలో ధాన్యము ఆ ధాన్యమును ఇతర రాష్ట్రములకు పంపిస్తే మనకు ఒక పాయింటు పర్చేజ్ టాక్సు ఇవ్వాలి. 4వేల బస్తాల గుట్ట అక్కడబెట్టి మనకు purchase tax ఇస్తారు. ఇంకో గుట్ట ప్రక్కనే వుంటుంది. దానికి tax ఇవ్వరు,

దానికి పన్ను ఎందుకివ్వవయ్యా అని అడిగితే, అది రైతు బియ్యం ఆడించటానికి మరకు పంపే పదార్థము; దాని మీద పన్ను వేయనక్కరలేదని చెప్పి రాత్రులు లారీలపై పంపివేస్తారు. నెల్లూరు జిల్లాలో చాలా మంది రైతులు ఇట్లాగే మిల్లు చేయించి మద్రాసు పంపిస్తున్నారు.

దాని మీద పన్ను వేయుటము జరగటములేదు. కనుక ఇవన్నీ Checkmate చేసుకొని మనకు రావలసిన పన్ను రాబట్టుకొనే అవకాశముండున్నది. కనుక దీనిపై ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశాము.

Tribunal లో ఆంధ్రరాష్ట్ర చట్టం ప్రకారం ఇదివరకు ముగ్గురు సభ్యులుండే వారు. ఇప్పుడు రెండు చేశాము. హైదరాబాదు Tribunal లో ముగ్గురు సభ్యులున్నారు. 11 జిల్లాలు 20 జిల్లాలైనవి కనుక ఆ ముగ్గురను అట్టేపెట్టాము. ఒక Judge Tribnnal కు Chairman గా వుంచి, మిగిలిన ఇద్దరిని ఇతరులను దానిలో వేసుకొనే ఏర్పాటు జరిగింది. ఇదివరకు ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించి 'Casual trader' అనే పదానికి definition లేదు. బెజవాడ నుండి హైదరాబాదుకు లారీలలో బియ్యం తెచ్చి 100, 150 బస్తాలో అమ్మివెడుతూ వుంటాడు. పన్ను ఇవ్వడు. 10 వేల రూపాయలకు purchase tax ఇచ్చాడో లేదో ఆయన list లో వుండదు. Casual trader నుంచి పన్ను రావటములేదు. కనుక Casual trader నుంచి పన్ను వసూలుచేసే పద్ధతి రావాలి. ఇదివరకు హైదరాబాదులో ఒక పద్ధతి ఉండేది. ఇంత మొత్తం మీద తీసికోవటము జరిగేది.

Sale, turnover అనే పదాల గురించి సుప్రీంకోర్టు, హైకోర్టు, ట్రిబ్యునల్ చాలా judgements ఇచ్చాయి. ఆ మాటలకు fullstop ఎక్కడ వుండాలో కామా ఎక్కడవుండాలో కూడా చర్చించి, తీర్పులు ఇచ్చాయి. వాటినిమనస్సులో ఉంచుకొని Central sales tax pass చేసినప్పుడు Sale అంటే ఏమిటో, turn over అంటే ఏమిటో చాలా clean గా define చేసినారు. ఆ Central Act లో వున్న definitions ఇప్పుడు మన Act లో కూడా తీసుకురావటము జరిగింది.

తరువాత కమిషన్ ఏజంటులను గురించి కూడా నిర్వచనంలో కొంత మార్పుచేయబడింది. ఇందులో డెల్‌క్రెడెరె అనే దానికి అర్థమేమో నాకు కూడా తెలియకపోయినందువల్ల డిపార్టుమెంట్‌కు వ్రాసి, వారి వద్దనుంచి నిర్వచనం తీసుకున్నాను. ఆ పదానికి "ఇంకొక చోట ఉన్నవారి తరఫున కమిషన్ ఏజెంటుగా ఉన్నప్పుడు అవతల వారికి ప్రత్యేకమైన నష్టము కలిగినట్లయితే అది పూర్తి చేసేటటువంటి వ్యవహారం" అని వారు వ్రాశారు.

Del credere: In effect guarantees the Principal against loss through their bankruptcy or insolvency. He too is a kind of mercantile agent.

7వ క్లాజులో స్టేట్ ఆఫ్ లెవెల్ గురించి ఉన్నది. ఈ విషయంలో కూడా కొంత మంది హైకోర్టు వెళ్లారు. సెంట్రల్ సేల్సుటాక్సు ఆక్టులోను, హైకోర్టువారి తీర్పులలోను ఏమి చెప్పారో వాటినే అనుసరించి యీ క్లాజును వ్రాశాము. గత శాసనంలో మూడు సంవత్సరముల వెనుకకు వెళ్లి ఎసెస్‌మెంటును తిరిగి విచారణచేసే హక్కు ఉన్నది. ఐతే ఇన్‌కం టాక్సు ఆక్టులో 8 సంవత్సరముల వెనుకకు కూడా వెళ్లి ఎసెస్‌మెంటును మార్చవచ్చునని ఉన్నది ఇదే మాదిరిగా దగాచేసిన వర్తకుల విషయంలో 7 సంవత్సరములు అయిన తరువాత కూడా ఎసెస్‌మెంటును పరిశీలించవచ్చునని యీ బిల్లులో చేర్చాము.

ఈ బిల్లులోలేని కొన్ని విషయాలను కూడా తమకు మనవి చేస్తాను. పన్ను మినహాయింపుకు సాలుకు 75,000 రూపాయలు ప్రమాణముగా నిర్ణయించడం జరిగింది. సాలుకు 75,000 అమ్మకముగల వర్తకులు చాలా చిన్న వర్తకులు. వీరి అమ్మకం సగటున రోజుకు 25 రూపాయలకు మించి ఉండదు. యీ వర్తకులు పన్ను కట్టడానికి అభ్యంతరం పెట్టటం లేదు గాని, డిపార్టుమెంట్ వారికి వారు పంపవలసిన లెక్కల విషయంలో యిబ్బంది పడవలసివస్తుందని, యిందులో చాలా కష్టాలున్నాయని, కాబట్టి యీ రిటరన్సు పంపే విషయంలో కొన్ని సౌకర్యాలు కావాలని కోరుతున్నారు. అందువల్ల వారు పంపే రిటరన్సును సింప్లిఫై చేసి ఒకటి రెండు పేజీలలో వచ్చేటట్లు చేసే అధికారము ప్రభుత్వానికి సంక్రమించేటట్లు చేస్తున్నాము. అంతే కాకుండా 75,000 ప్రమాణానికి ఒకటి రెండు వందలు తేడావచ్చినట్లయితే దానిని కాంపౌండు చేసుకొనేటటువంటి అధికారం కూడా గవర్నమెంటుకు కలుగచేస్తున్నాం. చిన్న వర్తకులకు కష్టం తగ్గించవచ్చుననే ఉద్దేశంతోనే యిలా చేస్తున్నాము.

ప్రభుత్వం వారికి, వర్తకులకు ప్రజలకు ప్రాతినిధ్యం గల ఒక ఎడ్వయిజరీ బోర్డును ఏర్పాటు చేయుటకు కూడా సంకల్పించాము.

కొన్ని వస్తువులపైన పన్ను తగ్గించాలని కూడా కొందరు సూచించారు. దానిని గురించి ఆలోచించడానికి అవసరమున్నట్లయితే పన్ను తగ్గించడానికి గవర్నమెంటువారికి హక్కు ఉన్నదని యిదివరకే చెప్పాను.

ఇంకొక ముఖ్యవిషయం ఉన్నది. ఇది రేట్ ఆఫ్ టాక్సుకు సంబంధించినది. ఇదివరలో ఒక రూపాయికి 3 పాత పైసలు చొప్పున పన్ను వేసేవారు. ఇపుడు నయా పైసలు వచ్చాయి. మూడు పాత పైసలు రెండు నయా పైసాలకు సమానమని కేంద్ర ప్రభుత్వం వారి టేబులులో ఉంది. ఈ నయా పైసాల మార్పిడికి సంబంధించిన టేబులులో పావలాకు తక్కువ విలువగల నాణాలకు నిర్ణయించిన నయా పైసాలు సమంగా లేవు. ఒక అణాకు 6 నయా పైసాలు వస్తాయన్నారు. కాని సరిగా లెక్కవేస్తే 6.25 నయా పైసాలు రావలసివుంది. అలాగే ఒక పాత కానీకి రెండు నయా పైసాలని నిర్ణయించారు. కాని లెక్కవేస్తే 1.7 నయా పైసాలు మాత్రమే ఒక కానీకి సమానము. అందువల్ల కేంద్ర ప్రభుత్వం వారు యిచ్చిన టేబులు ప్రకారము సేల్సు టాక్సు చట్టంలోని రేట్లను మార్చాము. మార్పువల్ల రూపాయకు 2 నయాపైసలు సేల్సుటాక్సు చెల్లించవలసివస్తుంది. అంటే, యిదివరకటికన్న 0.3 నయాపైస హెచ్చుగా యివ్వాలన్నమాట. మనం ఒక రూపాయి సరకుకొంటే యీ 0.3 నయాపైసా మనకు తిరిగిరాదు. అది వర్తకుల

లాభంలోనికి పోకూడదు గనుక దానిని ప్రభుత్వానికి యివ్వాలంటున్నాం. సేల్సుటాక్సు యొక్క పునాది సిద్ధాంతం, విధించినటువంటి పన్ను గవర్నమెంటుకైనా రావాలి, లేదా సరకు కొన్న వానికైనా మిగాలి. అంతేగాని మధ్యవర్తియైన వ్యాపారస్థునకుపోకూడదు. కాబట్టి యీ 0.3 నయాపైసా హెచ్చు రేటువల్లవచ్చే డబ్బుధనం లేనటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి రావడం మంచిదని చెబుతున్నాను. పోయేవిపోగా, వచ్చేది రాబట్టగా యీ తేడావల్ల ప్రభుత్వానికియింకో 80 లక్షల రూ. లు సాలుకు ఆదాయమొస్తుందని అంచనా వేశారు. ఇవి యీ బిల్లులోని ప్రధాన విషయాలు కాబట్టి యీ బిల్లును సమగ్రంగా చర్చించమని ఏమైనా చిన్న మార్పులు అవసరమైతే సూచించమని చెబుతూ యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించమని నేను ప్రతిపాదిస్తున్నాను. మంగళవారంలోపల యీ బిల్లుపై సెలెక్టు కమిటీలో చర్చ పూర్తిచేస్తే, బుధవారం, లక్ష్మీవారంలో యీ బిల్లును శాసనసభలో చర్చించి శుక్రవారం, శనివారం నాటికి దీనిని చట్టం చేసుకోవడం మంచిది. ఈ పన్ను వర్తకులకు వచ్చే లాభంపైన కొకపోవడంవల్ల మనం ఎంతత్వరగా దీనిని ఆమోదిస్తే అంత మంచిది. ఈనాడు 13 తేదీ గనుక యీ ఏడాదిలో యీ 13 రోజుల ఆదాయం మనకు తగ్గిపోతుంది. అలాగే ఆలస్యమైనకొద్దీ అంచనావేసిన ఆదాయంలో తరుగువస్తుంది. కాబట్టి యీ చట్టాన్ని త్వరగా ఆమోదించడానికి మనం ప్రయత్నం చేయవలసి యున్నది. మనం యీ చట్టాన్ని ఆమోదించిన తరువాత దానికి గవర్నరుగారు ఎసెంట్ యివ్వాలి. తరువాత పెసిడెంట్‌గారుకూడా ఎసెంట్ యివ్వాలి. ఇవన్నీ ఆయేటప్పటికి మే 1వ తేదీ రావచ్చు. అందువల్ల యీ బిల్లునుమనం త్వరగా ప్యాసు చేసుకోక పోయినట్లయితే మనకు వస్తుందనుకున్న డబ్బు రాకుండా పోతుంది. బడ్జెట్ చర్చల సందర్భంలో గౌరవ సభ్యులు యీ పన్నులు, ఆ పన్ను చేయాలని చెప్పారు. వాటిని చేయాలంటే యిటువంటి బిల్లులద్వారానే డబ్బురావాలి. అందుచేత బిల్లును త్వరగా శాసనం చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. ఈ బిల్లును యీ సిటింగ్ లోనే మనం శాసనం చేసుకోవాలి. ఈ 2 రోజులలోను మనం నేనుచెప్పిన విషయాలను చర్చచేసుకొని సెలెక్టు కమిటీలోనూ తిరిగి హౌసులోను మనం అన్ని విషయాలను చర్చించుకొని యీ బిల్లును ఆమోదించవలసి యుంది. అందుచేత యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపవలసినదనే నా ప్రతిపాదనను సభవారు ఆమోదించవలెనని కోరుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఈ బిల్లును ప్రకటించడమే చాలా ఆలస్యంగా జరిగింది ఇది చాలా ముఖ్యమైన బిల్లు గనుక సెలెక్టు కమిటీలోనే గాక యీ హౌస్‌లోనే ముందుగా చర్చించడానికి సావకాశముండాలని తెలియజేస్తున్నాను. మంత్రిగారు యీ బిల్లును యివాళ ప్రతిపాదించిన తరువాత దానిపై వారి ఉపన్యాసం విన్న తరువాత సభ్యులు మంగళవారం నాడు ఆ ప్రతిపాదనపై చర్చచేయాలని మనం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో అనుకున్నాం. అందువల్ల యీ బిల్లుపై చర్చకు మంగళవారానికి వాయిదావేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఈ బిల్లుపై చర్చను మంగళవారం నాటికి వాయిదా వేస్తున్నాను. 15 వ తేదీన అనధికార కార్యక్రమం కొనసాగుతుంది. కాబట్టి యీ బిల్లును 16 వ తేదీ మంగళవారం నాడు చర్చించుకుందాము.

The House then adjourned till Half Past Two of the Clock on Monday, the 15*th April*, **1957.**